ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY






మంగళవారం 10 మార్చి 2026 | Tuesday 10 march 2026 | హైదరాబాద్ Hyderabad | ➩ పేజీలు: 12+12 | ➩ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 27 సంచిక: 304 | Vol.No 27 Issue No .304 | www.visionandhra.in


## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు
- ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ
- క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి9 : అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో మిగతా2లో..

## ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

- సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు
- ప్రజలకు మీరున్నారనే ధైర్యం ఇందుకు కారణం
- నేరాల తీరు మారి..సైబర్ క్రైమ్ పెరిగింది
- నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి
- పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్‌లో సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్,మార్చి9 : ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామోతెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చన్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల మిగతా2లో..

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్,మార్చి9 : మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు.



## తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభకు ఏకగ్రీవం

- ధృవీకరణ పత్రాలు అందచేత



హైదరాబాద్,మార్చి9 : తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి మిగతా2లో..

## రైతుబంధు పథకం బంద్... రాహుల్ బంధ్ స్టార్ట్

- సిఎం రేవంత్‌పై కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు



రాజన్నసిరిసిల్ల,మార్చి9 : రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన మిగతా2లో..

## వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

- ఖమ్మం జడ్పీ కూడలిలో ఆందోళన
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- కవితను అరెస్ట్ చేసిన పోలీసులు



ఖమ్మం,మార్చి9 : ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు మిగతా2లో..

## వివాదాలకు నేను దూరం

- పార్టీ ప్రయోజనాలే ముఖ్యం
- మీడియాతో వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 9 : తాను వివాదాలకు దూరమని రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద వేం నరేందర్ రెడ్డి మిగతా2లో..

## ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

- 99 రోజుల ప్రణాళికలో ఐటీఐలో ఆధునిక కోర్సులు,
- కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్,మార్చి 9: తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు మిగతా2లో..

## శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

- లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
- గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు
- నంద్యాల జిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు



నంద్యాల,మార్చి9 : శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బందీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, మిగతా2లో..

## తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభకు ఏకగ్రీవం

సోమవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను వీరికి అందజేసినట్లు తెలిపారు. అభిషేక్ మను సింఘ్వీ తరపున అడ్వకేట్ సుందర్ చౌహాన్ అందుకున్నారు. వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి వచ్చి ధృవీకరణ పత్రం స్వీకరించారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రకియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్ల దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్ల దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది.

## వివాదాలకు నేను దూరం

మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీ ప్రయోజనాలే తన ప్రయోజనాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా చేయగలిగింది చేస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌తో తనకు స్నేహం ఉందని చెప్పారు. అయితే సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నారు. తనకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఇష్టమని పేర్కొన్నారు. ఇన్ని రోజులు తన పని.. పద్ధతి ఒకలా ఉండేదని.. ఇకపై మరోలా ఉంటుందన్నారు. రాజ్యసభకు అవకాశం కల్పించిన పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు ఎన్నికైనట్లుగా తాను ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నానని చెప్పారు. 2004 నుంచి 2009 వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుంచి పార్లమెంట్ వేదికగా పని చేయబోతున్నానని తెలిపారు. తెలంగాణ సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభలో పోరాడతానని వేం నరేందర్ రెడ్డి వెల్లడించారు.

## రైతుబంధు పథకం బంద్...
# రాహుల్ బంద్ స్టార్ట్

ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

# ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు. అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేమని గుర్తు చేశారు.రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు.అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చుని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి వచ్చిన సిఎంకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

### ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ÷శిటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్డ్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు. ÷-రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ÷ఖనోమ్ వ్యాలీ ప్రాంతంలోని పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడి పరిశ్రమలకు అవసరమైన కోర్సులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ÷ుద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. దేవిధంగా టామ్‌కామ్ ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ అందిస్తున్నామని, విదేశాల్లో మెరుగైన వేతనాలతో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఏటీసీల నుంచి ఇప్పటికే పలువురు విద్యార్థులు ఉద్యోగాల్లో చేరుతున్నారని, భవిష్యత్తులో జిల్లాల వారీగా జాబ్ మేళాలు కూడా నిర్వహించనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

# సెక్యులరిజానికి కేరాఫ్ చిరునామా కాంగ్రెస్ పార్టీ..

- ఢిల్లీ నుండి గల్లీ వరకు ముస్లింలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనే..
- సర్వమతాలను సమానంగా చూస్తాం..
- ముస్లింల రక్షణతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి..



సూర్యాపేట మార్చి 09:(విజన్ ఆంధ్ర)

ఢిల్లీ నుండి గల్లీ వరకు ముస్లింలకు అండగా నిలబడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.భారతదేశంలో సర్వమతాలను సమానంగా చూస్తూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కుడా కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నేత సర్వోత్తం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదితా లక్షాది ,పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సెక్యులరిజానికి పెద్ద పీట వేస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నన్నారు.లోకసభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ మొదలు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వరకు ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఆయన చెప్పారు. ఒక్క మాటలో చెప్పాలి అంటే సెక్యులరిజానికి కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ చిరునామాగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు.ముస్లింల రక్షణతో పాటు వారి అభివృద్ధితో పాటు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు పెద్ద పీట వేశాయని ఆయన గుర్తుచేశారు. ముస్లింలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొనడడం ఆనంద దాయకంగా ఉందన్నారు.సూర్యాపేట లో ముస్లింల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా మంత్రిగా నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో షాధిఖాన, కమ్యూనిటి హాల్,ఖబరస్తాన్ వంటి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సాయాన్ని పెంచాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ మార్చ్ 09:(విజన్ఆంధ్ర ) ఇందూర్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 326 మంది లబ్దిదారులకు మొత్తం రూ. 3,24,37,584 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో వివాహ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ పథకాల కింద అందిస్తున్న ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం పెంచాలని కోరారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.1 లక్షతో పాటు ఒక తులం బంగారం అందిస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేస్తే పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు, మరింత ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ఈ పథకాల ప్రయోజనాలు సమయానికి అందేలా, చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిన పథకాలు నిజమైన లబ్దిదారులకు చేరడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , నగర మేయర్ కూరగాయల ఉమారాణి , కార్పొరేటర్లు, బట్టు రాఘవేదర్ ,నాగోల్లా లక్ష్మి నారాయణ, బంటు రాము, చింత కాయల రాజేందర్, మమతా, చిరంజీవి, మురళి,న్యాలం రాజు,పరమేష్, గంధం మమత, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

- మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి.
- ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
- వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష.
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.




కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఉందని, గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి గ్రామానికి ఆరోగ్య సేవలు సమర్థంగా చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా తల్లిశిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు, వ్యాధుల నియంత్రణ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యం పై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, వీవో ఎన్‌సీడీ ఉమశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు రాజగోపాల్, చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా
- ప్రజావాణికి 352 దరఖాస్తులు



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్.09. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దస్త్రాల దోషులకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ,మార్చి9 : అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న మునిరత్నానికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దర్యాప్తు పురోగతికి తాము అడ్డురాలేమని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుల్లో ఒకరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాజీ పీఏ కాగా, మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

# సంపాదకీయం

## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం!


చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానానికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెల్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది.చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పికొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందించిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే రామదాసు నాయక్

### ఎమ్మెల్యే రాకతో కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది

జూలూరుపాడు మార్చి 10 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ పంచాయతీ యాదవ నగర్ గ్రామం లో ప్రధాన కూడలి లో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొన్న వైరా శాసనసభ్యులు సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కార్యక్రమం లో ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ అమ్మ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆశీస్సులు ఈ జూలూరుపాడ్ మండలానికి మరియు వైరా నియోజకవర్గం ప్రజలకు ఈ రాష్ట్ర ప్రజలకు ఎల్లపుడు మంచి జరగాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పశువుల తో వర్ధిల్లాలని పురోహితులు చెప్పుకట్ల జనార్దన్ శర్మ వారితో ప్రత్యేకంగా పూజలు చేయించారు. ఈ కార్యక్రమం లో జూలూరుపాడు మండలం అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ , పాక్స్ మాజీ అధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి , మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు , మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్ , ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు (ఆర్కె)గోపు రామకృష్ణ , , హరి , చలమల నరసింహారావు మండల మహిళా నాయకురాలు గుగులోత్ ప్రియాంక నాయక్ గుగులోతు రాంబాబు యాదవ నగర్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







## వీరభద్ర స్వామీ విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు తనయుడు నిఖిల్ చంద్ర

### నిఖిల్ చంద్ర రాకతో బిఆర్ఎస్ నాయకులు లో కొత్త ఉత్సాహం

జూలూరుపాడు, మార్చి 10 (విజన్ ఆంధ్ర)వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం భేతాళపాడు గ్రామ పంచాయతీ యాదవ నగర్ లో ఆదివారం జరిగిన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ రాజ్యసభ సభ్యులు లెజెండరీ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తనయుడు నిఖిల్ చంద్రఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు , జూలూరుపాడు మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు చాపల మడుగు రామూర్తి, సాయల నాగేశ్వరరావు , రాయల వెంకటేశ్వర్లు , బేతాళ పాడు సర్పంచ్ భర్త గుగులోత్ మహేష్, ఉప సర్పంచ్ బత్తుల అశోక్ కుమార్, సొసైటీ డైరెక్టర్ రెడ్డిబోయిన రాము, గ్రామ అధ్యక్షులు నర్ల వెంకటేశ్వర్లు, పోగుల నాగభూషణం ,వాడ వెంకటేశ్వర్లు, ధరావత్ రామచందర్ బానోత్ బిక్కు (వార్డు మెంబర్ )బానోత్ చందర్ , బానోతు బిక్కు , పోతురాజు రామారావు , ఇళంగి తిరుపతి, రామకృష్ణ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, యాదవ నగర్ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.







## అంతంపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9(విజన్ ఆంధ్ర)ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బిక్నూరు మండలం అంతంపల్లి గ్రామంలో పల్లెప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.బిక్నూర్ మండలం, అంతంపల్లి గ్రామంప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల పెరుగుదల, నిర్వహణ పనులను ఆయన సమీక్షించారు.పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు బాగా పెరిగేలా ప్రతిరోజూ నీరు పోయడం, పిచ్చిమొక్కలను తొలగించడం, చుట్టూ శుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి చెట్లుగా ఎదిగే వరకు నిరంతరంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు , ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను కాపాడాలని ఆయన కోరారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని కలెక్టర్ ఆరా తీశారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ కార్యదర్శి ఇస్మాయిల్ బదిలీ బాధాకరం

### మాజీ సర్పంచ్ గూగుల్ రామదాసు నాయక్



జూలూరుపాడు మార్చి 10 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.కె ఇస్మాయిల్ ప్రభుత్వ బదిలీ ప్రక్రియలో చంద్రుగొండ మండలానికి బదిలీ అయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గుగులోత్ రామదాసు తమ అనుచరుల తో పంచాయితీ కార్యదర్శి ఇస్మాయిల్ డిప్యూటేసన్ మీద బదిలీ అయి వెల్లుతున్నా వారిని సన్మానం చేసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని బాధలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ రాందాస్ నాయక్, ఆర్కె నాయుడు , చౌడం లక్ష్మీ నారాయణ, బొడ్డు మల్లికార్జున్ పాలెపు సర్వేశవరరావు, సత్యనారాయణ, చౌడం సాయికుమార్,కొండా సర్వేశ్వరరావు , పాలెపు శీను పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా :- వర్గల్ మండలం గౌరారం రాజీవ రహదారి పై రోడ్డు ప్రమాదం బస్సు - లారీ ఢీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మార్చ్ 9హైదరాబాద్ నుండి సిద్దిపేటకు వస్తున్న సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ముందుగా వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి బస్సు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో పాటు మరో ప్రయాణికుడికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు.గాయపడిన వారిని గజ్వేల్ ఆసుపత్రికి తరలించిచికిత్సఅందిస్తున్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వంగపాడు గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 9 (విషన్ ఆంధ్ర) హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం లోని రెండో డివిజన్ వంగపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెల్ల సుమన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సుమన్ మాట్లాడుతూ మహిళల దినోత్సవ వేడుకలు ఘనంగా ఘనంగా జరిగాయని తెలిపారు. మహిళల అందరికీ శాలువులతో సత్కరించడం శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఎంతో పెద్దపీట వేస్తుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అరికెల్ల సుమన్ తెలిపారు. మహిళలందరికీ సంక్షేమ పథకాలు అందాలని మీరందరూ ఎల్లవేళలా కుటుంబాలు సుఖ. సంతోషంగా ఉండాలని మరెన్నో ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.: ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు కొమరన్న ఆలేటి స్వామి నర్మెట సునీల్



సిల్వేరు శివ చిలువేరు పున్నం మరియు మొదలగు మహిళలు పాల్గొన్నారు మహిళా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆలేటి రాధ మెరుగు రేణుక అరికెళ్ళారా పొన్నాల అచ్చయ్య పొన్నాల జయ కవిత శోభ సుమ కర్ణ జీవిత రజిత అనసూయ సుజా మొదలగు వారు పాల్గొన్నారు

## పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 9 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంట చంద్రశేఖర్ – రాంబాయి, మనుమల పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రావు పటేల్, మున్నూరు కాపు జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, టీఎంకే జె ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముదాం శంకర్ పటేల్, సంగమేశ్వర్ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి ఈ గంట శ్రీరామ్, రిటైర్డ్ ఎంఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## ఖురాన్ మానవ జీవిత మర్మాన్ని బోధిస్తుంది

### మౌలానా హమీద్ మహమ్మద్ ఖాన్

ఖమ్మం మార్చ్ 9 (బవిజన్ ఆంధ్ర)మనిషి చావు పుట్టుకల నడుమ మానవ జీవిత మర్మన్ని దైవ అంతిమ గ్రంథం ఖురాన్ సవివరంగా, స్పష్టంగా బోధిస్తుందని జమాతే ఇస్లామీ హింద్ నేషనల్ సెక్రెటరీ మౌలానా హమీద్ మొహమ్మద్ ఖాన్ అన్నారు. ఖురాన్ గ్రంథం రంజాన్ మాసం లొ అవతరించిందన్నారు. ఈ గ్రంథం కేవలం ముస్లిం సమాజానికి కాక మానవులందరి కోసం అవతరించిన సృష్టి కర్త ఆదేశాల ఉద్గ్రంథం అన్నారు. నేడు జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఖిల్లా మస్జిద్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం మనిషే అని దైవం స్పష్టంగా ఖురాన్లో వెల్లడించినట్లు తెలిపారు. మనిషి మంచి వాడిగా, నీతి నిజాయితీగా, ధర్మబద్ధంగా మనుగడ సాగిస్తే సమాజం లోని ప్రజల మధ్య సత్ సత్సంబంధాలు మెరుగుపడతాయన్నారు. నిజమైన ధార్మిక భావజాలం ఉన్నప్పుడే శాంతి సామరస్యాలు, సోదర భావం వెల్లివిరుస్తాయని అన్నారు. రంజాన్ ఉపవాసాల ద్వారా దైవభీతి, సాటి మానవుల పట్ల సానుభూతి దయా గుణం కలిగి అదుకునేలా నెల యావత్తు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.





ఈనెల రోజుల ఉపవాస శిక్షణ లో అలవర్చుకున్న దైవభక్తి సద్బుద్ధి, మానవతా విలువలు, మిగతా సంవత్సరం అంతా ఆచరణలో చూపాలని కోరారు. అలాంటప్పుడే రంజాన్ మాసంలో ఆచరించిన పుణ్యాలు, సత్కార్యాలు దక్కుతాయని అల్లాహ్ స్పష్టం చేసినట్లు వెల్లడించారు. జీవితం శాశ్వతం కాదని, ఇక్కడ తమ అరాచకాలు తప్పించుకున్న, మరణానంతరం కఠినమైన నరణాగ్ని శిక్ష అనుభవించక తప్పదని ఖురాన్ లో అల్లాహ్ హెచ్చరించాడని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యాక్రమములో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా , సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ జమాఅతె ఇస్లామి హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్, జమీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ మలిక్, అబ్దుల్ రఫీ, ఫయాజ్ ,అబ్దుల్ రజాక్ , లతీఫ్, ఇలియాస్, అబ్దుల్ రహీం, గౌస్,మొయినుద్దీన్, ఇబ్రహీం షరీఫ్, హిమాదుద్దిన్, కార్యకర్తలు పాల్గొన్నారు

## హెచ్పివి టీకా -మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మార్చి 9 సిద్దిపేట జిల్లా కేంద్రంలోమహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టర్ హైమావతి సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో హెచ్పీవీ టీకా కార్యక్రమాన్నిప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లాలో 6 కేంద్రాల్లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లాలో ఉన్న 10147 మంది 14 సంవత్సరాల బాలికలందరూ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకొనే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కలిగించి ప్రతి ఒక్క బాలిక తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని దీని ద్వారా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారించవచ్చని ఈ టీకా ఒక డోస్ తీసుకుంటే సరిపోతుందని ప్రజలు ఎలాంటి అపోహలకు గురికా వద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ , డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ బాబ్జి ,ప్రోగ్రామ్ ఆఫీసర్ సి హెచ్ ఐ డాక్టర్ దీప్తి ప్రియాంక ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ గవర్నమెంట్ జనరల్




ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ సదానందం, డాక్టర్ శ్రావణి , డాక్టర్ సురేష్ బాబు, జనరల్ ఆసుపత్రి వైద్యులు మరియు నాసరుపురా పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ ,ఎన్సిడి కోఆర్డినేటర్స్ రాజేందర్ వెంకటరమణ పాల్గొన్నారు.

# సీఐఐ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

## -చైర్మన్‌గా గౌతమ్ రెడ్డి మెరెడ్డి, వైస్ చైర్మన్‌గా గౌరవ్ మహేశ్వరి





హైదరాబాద్, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : 2026-27 సంవత్సరానికి కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా ఆర్‌ఈ సస్టైనబిలిటీ లిమిటెడ్(గతంలో రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్) వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి మెరెడ్డి, వైస్ చైర్మన్‌గా గౌరవ్ మహేశ్వరి ఎన్నికయ్యారు. పర్యావరణ సేవలు, వ్యర్థాల నిర్వహణ, రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో 27 సంవత్సరాల గొప్ప అనుభవాన్ని గౌతమ్ రెడ్డి కలిగి ఉన్నారు. గౌరవ్ మహేశ్వరి చార్టర్డ్ అకౌంటెంట్, ఫైనాన్స్, వాణిజ్య కార్యకలాపాలు, సాధారణ నిర్వహణలో 30 సంవత్సరాలకు పైగా విస్తృతమైన, క్రాస్-ఫంక్షనల్ అనుభవం కలిగి ఉన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ సూర్యనారాయణజన్మదిన వేడుకలు



ఇల్లందు , మార్చ్ 9 (విజన్ ఆంధ్ర) నాలుగు దశాబ్దాల క్రితం పత్రికారంగంలో అడుగుపెట్టి, వివిధ పత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ అంకిత భావానికి మారుపేరని విజ్ఞాన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. సోమవారం ఆయన జన్మదిన వేడుకలు తమ విద్యాలయం లో నిర్వహించిన సందర్భంగా జరిగిన సన్మానసభ కు అధ్యక్షత వహిస్తూ ఎంతో పేద కుటుంబంలో జన్మించిన సూర్యనారాయణ బాగా కష్టపడి చదివి అత్యున్నత ప్రతిభ తో ఉన్నత విద్యనభ్యసించారని తెలిపారు. పాత్రికేయవృత్తి లో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ సమర్థవంతంగా పనిచేసి ఎన్నో సంవత్సరాలపాటు సమాజానికి సేవ చేసి ప్రజల ఆదరణ పొందారని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజుల్లో పాత్రికేయ వృత్తిని చేపట్టి విశేషంగా కృషి చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి ఎన్నో వార్తలు, వ్యాసాలు రాసిన సూర్యనారాయణ అభినందనీయుడని అన్నారు. విలువలతో కూడిన పాత్రికేయం, నిరంతరపఠనం, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేయటం, ఆంగ్ల భాషలో విశేష ప్రతిభ, నిరాడంబర జీవితం ఆయనను ఉన్నత వ్యక్తిత్వసంపన్నుడిగా, అజాతశత్రువుగా , ఆదర్శప్రాయునిగా తీర్చిదిద్దాయని పేర్కొంటూ అలాంటి వ్యక్తి తన మిత్రుడైనందున గర్వంగా ఉందని , ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, సమాజానికి ఇంకనూ సేవలు అందించాలని ఆశిస్తూ ఘనంగా సన్మానించారు. తనకు జరిగిన సన్మానానికి సమాధానం ఇస్తూ ఇది పాత్రికేయ వృత్తికి దక్కిన గౌరవంగా భావిస్తానని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన విజ్ఞాన్ విద్యాసంస్థ యాజమాన్యానికి ధన్యవాదములు తెల్పుతూ కాలం ఒక జీవనదీ ప్రవాహం లాంటిదని, దాని విలువను గుర్తించి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు . అనంతరం ఆయన తన జన్మదిన సందర్భంగా పిల్లలకు నోట్ బుక్స్, కలములు పంపిణీ చేశారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, మార్చి 09 :( విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ లు సోమవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిపించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి నష్టం వాటిల్లకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అగ్నిమాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజేందర్ తదితరులు ఉన్నారు.

# "అర్ధన" షార్ట్ ఫిలిం ప్రీవ్యూ కి అపూర్వ స్పందన

హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ఎవి ప్రొడక్షన్స్ సమర్పణలో ప్రముఖ నటుడు, చిత్ర రచన, దర్శకుడు,,ప్రధాన పాత్ర పోషించిన నటుడు ఆళ్లగడ్డ చరణ్స్ సస్పెన్స్ థ్రిల్లర్ "అర్ధన" షార్ట్ ఫిలిం ప్రీవ్యూ ని ఆదివారంనాడు రవీంద్రభారతి రెండవ అంతస్తు పైడి జయరాజ్ థియేటర్ లో చిత్ర యూనిట్ సభ్యులు ఆళ్లగడ్డ చరణ్, విక్రాంత్ శశాంక్ పీసాపాటి, దీపక్, రాజ్ సత్య, డాప్ సయ్యద్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ చరణ్ విలేఖరులతో మాట్లాడుతూ, ఈ "అర్ధన" లఘు చిత్రం ఒక మానసిక సస్పెన్స్ థ్రిల్లర్ అని తెలిపారు. చిత్రంలో కథానాయకుడు విక్రాంత్ కేతువు అతను ఎంతగానో ప్రేమించే తల్లిదండ్రులు యాక్సిడెంట్లో చనిపోవడం ఆతర్వాత అతను డ్రగ్స్ కి అలవాటు పడి స్థిమితం కోల్పోయి, విచక్షణా రహితంగా ప్రవర్తిస్తూ, మానసికంగా దిగజారి ఎంతో బాధను అనుభవిస్తాడని తెలిపారు. అతని అంతర్గత సంఘర్షణల చుట్టూ ఈ లఘు చిత్రం తిరుగుతుందన్నారు. కథ అంతా అతని సంఘర్షణల గురించి అతను తిరిగి సాధారణంగా మారుతాడా లేదా అనే దానిపై ఉంటుందని, చివరిలో ఈ"అర్ధన" చిత్రం మంచి సందేశాన్ని కూడా ప్రేక్షకులకు అందజేస్తుందని తెలిపారు. ఈ "అర్ధన" చిత్రం ప్రివ్యూ కి వచ్చిన ప్రేక్షకుల నుండి మంచి స్పందన, ప్రోత్సాహం తమకు లభించిందని ఆళ్లగడ్డ చరణ్ ఈ సందర్భంగా తెలిపారు.

మార్చ్ 9, 2026 న 'యూ ట్యూబ్' లో ఈ చిత్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలుపుతూ, ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చూసి తమను ఆదరించాలని ఆళ్లగడ్డ చరణ్ కోరారు.

# ఖమ్మం మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం



ఖమ్మం, మార్చి 9 (విజన్ ఆంధ్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), ఖమ్మం సుమన్ టీవిల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులు, న్యూస్ రీడర్లు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టుల సన్మానోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ (సీక్వెల్ రిసార్ట్స్)లో జరిగిన ఈ సన్మానోత్సవంలో సి. హెచ్ సూర్య కుమారి (సీనియర్ జర్నలిస్ట్), కె. వినీత (సుమన్ టీవి ), ఎం. నవ జీవన ప్రియ (మనం జర్నలిస్ట్), షేక్ షాహిన్ (యూట్యూబర్), వైదేహీ (సుమన్ టీవి), నాయిని స్వాతి (వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్), అడబాల మహేశ్వరి (సుమన్ టీవి)లను డబ్ల్యూజేఐ నాయకులు, ఖమ్మం సుమన్ టీవి ప్రతినిధులు ఘనంగా శాలువాలతో సత్కరించి, మెమెంటోలను, చీరెలను బహుకరించారు. ఈ సందర్భంగా డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, ఖమ్మం సుమన్ టీవి ఇంచార్జ్ అమరనేని రామకృష్ణ, సుమన్ టీవి లీగల్ ప్రతినిధి స్వరూప్ మాట్లాడుతూ నేటి సమాజ గమనాన్ని మార్చడంలో, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ రంగంలో మహిళలు అడుగు పెట్టడం ఒక ఎత్తయితే, సవాళ్లను ఎదుర్కొని రాణించడం మరో ఎత్తుని పేర్కొన్నారు. ఒకప్పుడు జర్నలిజం అంటే కేవలం పురుషులకే పరిమితమైన రంగం అనే భావన ఉండేదని, కానీ నేడు ఆ భావన పటాపంచలైందన్నారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ నుండి, స్టూడియోలో చర్చల నిర్వహణ వరకు మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, అణచివేతలను వెలుగులోకి తీసుకు రావడంలో సామాజిక స్పృహ కలిగిన మహిళా జర్నలిస్టులు ముందుంటున్నారని ప్రశంసించారు. యుద్ధ ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలు, క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి మహిళా జర్నలిస్టులు రిపోర్టింగ్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఒక మహిళా జర్నలిస్టులు రాసే వార్తల వెనుక కేవలం సమాచారం మాత్రమే ఉండదని, ఒక తపన, ఒక పోరాటం, సమాజం పట్ల బాధ్యత ఉంటుందన్నారు. నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం ఎంతో వేగంగా మారుతున్నా, పని ఒత్తిడి పెరుగుతున్నా, ఏమాత్రం వెనకడుగు వేయకుండా పురుషులతో సమానంగా, కొన్ని సార్లు వారి కంటే మిన్నగా పని చేస్తున్న తీరు అమోఘమన్నారు. మహిళా జర్నలిస్టులను సన్మానించడం అంటే కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదని, వారు పడుతున్న శ్రమను, వారి వృత్తి పట్ల వారికి ఉన్న నిబద్ధతను గుర్తించడమని పేర్కొన్నారు. అడ్డంకులను అధిగమించి, అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగుతున్న ప్రతి మహిళా జర్నలిస్టుకు ఈ సన్మానం ఒక చిన్న కృతజ్ఞత మాత్రమేనని పేర్కొన్నారు. వారు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ డబ్ల్యూజేఐ, ఖమ్మం సుమన్ టీవిల సంయుక్త ఆధ్వర్యంలో మీడియా రంగంలో పని చేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించడం అభినందనీయమన్నారు. గతంలో ఎవరూ ఇటువంటి కార్యక్రమాలు చేయలేదన్నారు. ఈ సన్మానోత్సవంలో డబ్ల్యూజేఐ జిల్లా కోకన్వీనర్ ఎన్. రామకృష్ణ, జిల్లా నాయకులు జి. నారాయణ రావు, పోటు శ్రీనివాస రావు, ఎనిగళ్ళ శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, ఖమ్మం సుమన్ టీవి సలహాదారులు మచ్చ గౌతమ్, పోటు వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించిన

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9 (విజన్ ఆంధ్ర)జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు ,సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు.ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.

నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికన నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు

# అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఫరూక్ నగర్ ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు

## మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, ఎండి ఫర్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు విందు పెద్ద ఎత్తున హాజరైన ముస్లిం మత పెద్దలు నాయకులు ప్రజలు



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర):అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలనీ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. షాద్ నగర్ పట్టణంలో స్థానిక మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి ఫర్దీన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఆయనతోపాటు స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఎండి ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సర్వర్ పాష, అసద్ ముక్తార్ అలీ, ఆసియాన యూసుఫ్ బామస్,కౌన్సిలర్ పెంటయ్య, మురళి మోహన్ అప్పి, సాదిక్, వీర్లపల్లి అన్వర్, మహబూబ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాసాల దీక్ష విరమణ సందర్భంగా మైనార్టీ నేతలకు ఎమ్మెల్యే శంకర్ వారికి ఖర్జూరం పండ్లను స్వయంగా తినిపించారు. ఒకరికొకరు పండ్లను తినిపించుకొని ఉపవాసాన్ని విరమించారు. అనంతరం ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ..అల్లా దయతో సమాజంలో అందరూ బాగుండాలని శాంతి దయ కరుణ సామరస్యం రంజాన్ సందర్భంగా అందరిలో వెల్లివిరియాలని తెలిపారు. రంజాన్ మాసంలో ధర్మ పరిరక్షణ కోసం ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు చేపడతారని తెలిపారు. పదిమంది బాగుపూరే ముస్లిం సమాజంలో ఐక్యతగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమ్రుద్ ఖాన్, ఫర్దీం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వశీ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,,కౌన్సిలర్లు పెంటయ్య, మురళీ మోహన్(అప్పి), బచ్చలి నరేష్, చందు, అన్వర్, సర్వర్ పాషా, మహబూబ్, సాధిక్, గంగమోని సత్తయ్య, బీరప్ప గోవర్ధన్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




సూర్యాపేట మార్చి 09:(విజన్ ఆంధ్ర)పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజలకు సూచించారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ అరుణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అప్రమత్తతపై 'ఇంటరాక్టివ్ ఫైర్‌సైడ్ చాట్' నిర్వహించిన ఫినోమ్





హైదరాబాద్, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అప్లైడ్ ఏఐ కంపెనీ అయిన ఫినోమ్ తన కార్యాలయాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటూ గ్లోబల్ థీమ్ 'గివ్ టూ గేయిన్'ను అనుసరిస్తూ మహిళలను సైబర్ భద్రత, డిజిటల్ సేఫ్టీపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించిందని ఫినోమ్ హెడ్ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ శ్రీనివాస్ పిండి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డిజిటల్ ప్రపంచంలో కార్యాలయాల్లో మహిళల సంక్షేమం, ఆత్మ విశ్వాసం, భద్రత ఎంత ముఖ్యమో పునరుద్ఘాటించిందని తెలిపారు. తెలంగాణ సీఐడీ, మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ విభాగం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శిఖా గోయెల్ ఐపీఎస్, ఫినోమ్ ఎండీ నిర్మలా దేవి గౌరవ అతిథులుగా హాజరైనట్లు తెలిపారు. ఉద్యోగులతో జరిగిన ఫైర్‌సైడ్ చాట్‌లో శిఖా గోయెల్ డిజిటల్ అప్రమత్తత ప్రాముఖ్యతను వివరించి, డిజిటల్ ఫుట్‌ప్రింట్‌పై జాగ్రత్తగా ఉండటం, సోషల్ మీడియాలో జాగ్రత్తగా వ్యవహరించడం వంటి అంశాలపై పలు సూచనలు చేసినట్లు చెప్పారు..

# ప్రధాన మంత్రి,సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9(విజన్ ఆంధ్ర) ప్రధాన మంత్రి,సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రధాన మంత్రి , సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు.మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి 5 సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు.మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని , ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్-రెవెన్యూ .వి. విక్టర్, లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ మధుమోహన్ , జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఐ అండ్ పి ఆర్ అధికారుల్ని తిరుమల, టి జి ఆర్ ఈ డి సి ఓ జిల్లా మేనేజర్ . రమణ, జగదీప్ రామ్ పాల్గొన్నారు


# ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, మార్చి -09 ( విజన్ ఆంధ్రా)ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరఫున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలంలో సారథి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని, తమకు ఆర్థిక సహాయం చేసి, మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం పట్టణానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరి అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఏతెకాఫ్ అర్థం తనకు తాను సమర్పించుకోవటం


## ప్రజావాణికి 103 ఫిర్యాదులు





నిజామాబాద్, మార్చి 09 :(విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏ.సీ.పీ వెంకటేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట మార్చి 09:(విజన్ ఆంధ్ర)ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 6 వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, యుపిహెచ్ సి గిరి నగర్ హాస్పిటల్ డాక్టర్ బి ప్రణీత్ నాయక్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యూ పి హెచ్ సి గిర్ నగర్ ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి వైద్య చికిత్స పొందాలని అన్నారు. డిఎంహెచ్వొ ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ శిబరంలో సూర్యాపేట జనరల్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్,కంటి పరీక్షలు, గైనకాలజికి సంబంధించిన వైద్యులు చిన్నపిల్లల వైద్యులు విచ్చేశారని, ఆసుపత్రి పరిధిలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో పేషంట్లను పరీక్షించి అవసరమైన రోగ నిర్ధారణ పరిక్షలతో పాటు పేషంట్లకు బీపీ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సమీరా, డాక్టర్ శ్రీకాంత్ వర్మ, సూపర్వైజర్స్ రమణ, ఏకస్వామి, నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ఫార్మసీ ఆఫీసర్ బి మధు, ఎల్ టి భార్గవి, ఏఎన్ఎంలు విజయ, సువర్ణ, చిలుకమ్మ, కరుణ, సుశీల, కవిత, శాంత, ఆశ లు బైనాభి, ఫర్వీన్, శైలజ, ఉమా, రజిత, సావిత్రి, సునీత, పారిజాతం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## గురువును మరువని సింగరేణి సిఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి

### ప్రొఫెసర్ డా. ప్రభుదయాల్ గృహ సందర్శన



కొత్తగూడెం బ్యూరో మార్చి 10(విజన్ ఆంధ్ర)ఇటీవల సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా నియమితులైన డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి కొత్తగూడెం ఏరియా పర్యటన సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా 2007లో తాను ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన సమయంలో గిరిజన విద్యా కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేసిన డా. ప్రభుదయాల్ నివాసాన్ని నేడు కొత్తగూడెంలో సందర్శించారు. ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని వారి బాగోగులు తెలుసుకున్నారు. ఇటీవలే ప్రభుదయాల్ కుమారుని వివాహం జరిగిన సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన కాలంలో గిరిజన విద్యా కళాశాల గణనీయమైన అభివృద్ధి సాధించిందని గుర్తుచేశారు. ఆ సమయంలోనే జాతీయ ఉపాధ్యాయ మండలి, న్యూఢిల్లీ నుండి ప్రత్యేక గుర్తింపు పొందడం, బిఇడి కోర్సుకు 200 సీట్ల మంజూరు, మూడు కొత్త బ్లాక్ భవనాల నిర్మాణం, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం ఏర్పాటు, ఇగ్నో స్టడీ సెంటర్ స్థాపన వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.కళాశాల అభివృద్ధి పట్ల ప్రొఫెసర్ ప్రభుదయాల్ చూపిన ప్రత్యేక శ్రద్ధను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. అందరూ అంకితభావంతో పనిచేస్తే గొప్ప ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు.సింగరేణి సంస్థ సిఎండీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ప్రభుదయాల్ కుటుంబ సభ్యులు డా. బుద్ధ ప్రకాష్ జ్యోతిని ఘనంగా సన్మానించారు.

## అబ్దుల్ మలిక్




ఖమ్మం మార్చు 9 (విజన్ ఆంధ్ర) దైవభక్తి, పరలోక భీతిని పెంపొందించే నెల రమజాన్. ఈ నెల చివరి పదిరోజుల్లో దైవప్రసన్నత కోసం అల్లాహ్ సన్నిధిలో తనకు తాను సమర్పించుకునే ఏతెకాఫ్ మంగళవారం నుండి ప్రారంభంఏతెకాఫ్ అంటే ఆగి ఉండటం, లేదా కూర్చొవటం అనే అర్థాలు వస్తాయి. కాని ధార్మిక పరిభాషలో ఏతెకాఫ్ అంటే తీరిక లేని ప్రాపంచిక దైనందిన జీవితానికి కొన్ని రోజులు స్వస్తి పలికి దైవ సన్నిధిలో తలమునకలవడం. దైవాజ్ఞ మేరకు సంవత్సరం పొడవునా భౌతిక అవసరాలను తీర్చుకోవడానికి పరుగులు తీసిన వ్యక్తి అల్లాహ్ మెప్పును, సాన్నిహిత్యాన్ని పొందడం కోసం తనకు తాను సమర్పించుకోడం అనే అర్థాలు వస్తాయి. రమజాన్ ఆరంభంలో ఉన్న భక్తి చివరి రోజుల్లో ఏతెకాఫ్ ద్వారా తారస్థాయికి చేరుతుంది. ఏతెకాఫ్ లో ఉండే వ్యక్తిని మూతకిప్ అంటారు. ఏతెకాఫ్ ఉన్న దాసుడు దైవ సన్నిధిలో కూర్చుని తన ఆరాధనల ద్వారా అల్లాహ్ ను వేడుకుంటూ, 'ఓ అల్లాహ్! నువ్వు అనంత కరుణామయుడవు, అపార కృపాశీలుడవు, నీ ధర్మపాలనలో అన్యాయం జరగదు. నన్ను క్షమించు, నా పాపాలను మన్నించు' అని వేడుకుంటాడు.ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆయన(స) ఏతెకాఫ్ లో ఉండేవారు. ఒకసారి మహాప్రవక్త(స) గారు ప్రయాణంలో ఉన్నప్పుడు ఏతెకాఫ్ ఉండలేకపోయారు. కాని మరుపటి సంవత్సరం 20 రోజులపాటు ఏతెకాఫ్ లో ఉన్నారు.రమజాన్ మాసపు శుభాలు ఏతెకాఫ్ ఘడియలలో తారస్థాయికి చెడుతాయి. ఈ సందర్భంలో దాసుడు దైవానికి అత్యంత ప్రీతిపరుడై ఉంటాడు. అతని ప్రతి చర్యకు, ప్రతి క్రియకు ప్రతిఫలం లభిస్తుంది.ఇదొక ఉన్నతమైన ఆరాధన, దీని ప్రతిఫలం గురించి ప్రవక్త గారి ప్రవచనం ఇలా ఉంది: మూతకిఫ్ కి ఏతెకాఫ్ ప్రతిఫలం ఎలాగూ లభిస్తుంది. అంతేకాకుండా బయట ఉన్నవారికి పుణ్యకార్యాలు చేసుకోవడానికి ఏ అవకాశాలుంటాయో వాటన్నింటికి కూడా కూడా ఒక మూతకిప్ కి ప్రతిఫలం లభిస్తుంది. ఏతెకాఫ్ స్వీయ శిక్షణకు మూలం, ఈ సమయంలో దాసుడు. – ఏకాగ్రత, అణుకువ, సమర్పణ గుణాన్ని కలిగి ఉంటారు. ని ఇలాంటి క్రమశిక్షణను మానసిక నిపుణులందరూ కలిసి కూడా తీసుకురాలేదు.స్కూలు, కాలేజీలో చదువుకునే విద్యార్థులు వారు రోజువారి – ఆకాడమిక్ పుస్తకాలు చదవడం, వ్రాయడంలో నిమగ్నమై ధార్మిక, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తగిన సమయం కేటాయించ లేకపోతున్నామనుకునే వారికి ఏతెకాఫ్ ద్వారా ఒక చక్కటి అవకాశం లభిస్తుంది..ఏతెకాఫ్ మనం ఏం లక్ష్యాలు నిర్దేశించుకోవాలి? ఖుర్ఆన్ ను తర్జుమాతో ఎంత భాగం చదవాలో నిర్ధారించుకోవాలి. నమాజులో చదవడానికి వీలైనన్ని సూరాలు కంఠస్తం చేసుకోవాలి. 2) ఒక హదీసు గ్రంథం తర్జుమాతోపాటు చదవాలి. వర్ద్ నమాజ్ తోపాటు పూర్తిగా సున్నత్లు. సఫిల్ నమాజ్లు కూడా చేయాలి. మనం ఈ పది రోజులలో రోజువారీ దినచర్యలో భాగంగా దుఆలు నేర్చుకునే పుస్తకం కూడా తీసుకునివెళ్ళాలి. ఏతెకాఫ్ అంటే ఆరాధన, శిక్షణ కాబట్టి ఇతర ప్రాపంచిక, అనవసర అంశాల నుండి దూరంగా ఉండాలి. పశ్చాత్తాప గుణాన్ని, కఠోర దీక్షను కలిగి ఉండాలి. ఏతాకావ్ లో ఉన్న సమయంలో ఇతరులతో మాట్లాడటాన్ని, సమయం వృథా చేయడాన్ని ధార్మిక పండితులు అసహ్యంగా భావించారు. నివారించారు నిద్రను కూడా తగ్గించుకోవాలి.ఎక్కువ సమయం దైవారాధనలో గడపాలి ఖుర్ఆను పఠించాలి. హదీసులు, దుఆలు నేర్చుకోవాలి. 10) సఫిల్ నమాజ్లకు అధిక ప్రాధాన్యమివ్వాలి.మహిళల ఏతెకాఫ్మహిళలు కూడా ఏతెకాఫ్ ఉండొచ్చు కాని వారు మూడు విషయాలను పాటించాలి. తన భర్త అనుమతి పొందాలి. ఇంట్లోనే తమ నమాజ్ చేసుకునే ప్రదేశాన్ని ఎంచుకోవాలి.ఏ కారణం లేకుండా బయట తిరగరాదు. ఒకవేళ ముఖ్యమైన పనికి బయటికి వెళ్ళినా ఎక్కువ సమయం బయట గడపరాదు.

## ప్రజాపాలన - ప్రగతీ ప్రణాళిక పథకం అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలి

### 99 రోజులు అభివృద్ధికి సంబంధించిన పనులపై శ్రద్ధ వహించాలి

### వైరా శాసన సభ్యులు మాలోతు రామదాసు నాయక్.







జూలూరుపాడు మార్చి 10 విజన్ ఆంధ్ర జూలూరుపాడు లో ప్రజాపాలన ప్రగతీ ప్రణాళిక 99 రోజులు కార్యక్రమం లో జూలూరుపాడు మండలం లో మిషన్ హెల్త్ 99 డేస్ జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రామదాస్ నాయక్ ఆస్పత్రి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే పనులు చేపట్టి ఆస్పత్రి మౌళిక వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం కిడ్నీ గుండె సంబంధిత బాధితులను గుర్తించి షుగర్ బీపీ రోగులకు సమయానికి మందులు అందించాలని కోరారు. దీర్ఘకాలిక రోగులకు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య సేవలు అందించే కార్యక్రమాలు నిర్వహించాలని వ్యాధుల పట్ల జాగ్రత్త వహించి రోగులకు అంకితభావంతో వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జూలూరుపాడు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి , జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యానికి బలోపేతం కావాలని కోరారు. అభివృద్ధి జరగాలంటే ఆరోగ్యంగా ఉండాలంటూ సూచించారు. తదుపరి జూలూరుపాడు మండల కేంద్రంలో సాయిరాం తండాలో గృహ ప్రవేశానికి హాజరయ్యారు. ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల అధికారులు సర్పంచులు ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల అధికారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా మండల అభివృద్ధికి తోడ్పడాలని సమయపాలన పాటించాలని గ్రామ సర్పంచులు పంచాయితీ ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తద్వారా వారి అవసరాలు తెలుసుకొని తీర్చడానికి అవకాశాలు ఉంటాయని మండల ప్రజలకు అన్ని విధాల అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వ యంత్రాంగం సమాయత్తం అవ్వాలని అన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పటిష్టంగా అమలు కావాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : 9 మార్చి (విషన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని పటిష్టంగా క్షేత్రస్థాయిలో అమలు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దారులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల్లోగా జడ్పీ సీఈఓ కు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మరుసటి రోజు ప్రజా పాలన ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, అధికారుల వివరాలను ముందస్తుగా అందజేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధులకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు యాప్ లో అటెండెన్స్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు క్యాజువల్ లీవ్ కోసం ఆన్లైన్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని, ఆ పై అధికారుల అనుమతితో సెలవు పై వెళ్లాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 200 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, పలు శాఖల జిల్లా అధికారులు తహసిల్దార్లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపు ఎఐటియుసి హెచ్చరిక



కొత్తగూడెం బ్యూరో మార్చి 10(విజన్ ఆంధ్ర)సింగరేణి సంస్థలో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య హెచ్చరించారు. సోమవారం కొత్తగూడెంలోని శేషగిరిభవన్లో నిర్వహించిన ఎఐటియుసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఎఐటియుసితో నవంబర్ 2024 మరియు మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పలు డిమాండ్లను అంగీకరించినప్పటికీ వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం, పెర్క్స్పై ఇన్కమ్ టాక్స్ చెల్లింపుల విషయంలో సర్క్యులర్లు జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నట్లు విమర్శించారు.ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం వల్ల అనారోగ్యంతో ఉన్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చాలామంది కార్మికులు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పిలుపు రాకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.మారుపేర్ల సమస్య కారణంగా విజిలెన్స్ కేసుల్లో ఉన్న కార్మికుల ఆధారితులకు ఉద్యోగాలు ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని చెప్పి పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.ఇటీవల జరిగిన జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికుల జీతాల్లో నుంచి రికవరీ చేయాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేయడం సరైంది కాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం కొత్త గనులను సింగరేణికి కేటాయించకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వేలం విధానంతో సంబంధం లేకుండా తెలంగాణలో ఉన్న కొత్త గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణిలో మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్మెన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైతే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, ఎరగని కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, జాన్ నరసయ్య, మండల రాజేశ్వరరావు, బండారి మల్లయ్య, తిరుపతి, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలకు కొత్త బాట

### ఐటీఐలో ఎలక్ట్రిక్ వాహనాలు, రోబోటిక్స్ సహా ఆధునిక కోర్సులు




కొత్తగూడెం బ్యూరో మార్చి 10(విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటీఐ) మరియు అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)లో రెండు వారాల స్వల్పకాలిక ఆధునిక శిక్షణ కోర్సులు ప్రారంభమయ్యాయి.ఈ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సింగరేణి జనరల్ మేనేజర్ పాటిమ్ రాజు, సింగరేణి ఎస్.ఓ మేనేజర్ కోటి రెడ్డి, 4 ఇంక్లైన్ గ్రామ సర్పంచ్ అజ్మీరా సింధు, పంచాయత్ సెక్రటరీ నర్మదా, నవా వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ సీహెచ్. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపల్ జి. రమేష్ మాట్లాడుతూ స్వల్పకాలిక శిక్షణ కోర్సులు నిరుద్యోగ యువతకు, పాఠశాల విద్యార్థులకు నూతన నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ శిక్షణలో భాగంగాజూనియర్ రోబోట్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామర్ ఆర్క్ వెల్డింగ్ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రాథమిక కోర్సుసీఎన్సీ లాత్ మెషిన్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్సీఎన్సీ మిల్లింగ్ ప్రాథమిక కోర్సుసీఎడ్ ద్వారా జూనియర్ ప్రొడక్ట్ డిజైనర్ప్రాసెసింగ్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్పై అవగాహన కోర్సులువంటి ఆధునిక కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సులు 09-03-2026 నుండి 13-06-2026 వరకు కొనసాగుతాయని చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమాలకు ఎవరైనా హాజరు కావచ్చని, వయోపరిమితి లేదని, శిక్షణ పూర్తయ్యాక ప్లేస్మెంట్ అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెం కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ కొత్తగూడెం ప్రిన్సిపల్, ఆఫీస్ సూపరింటెండెంట్, విజయలక్ష్మి, శిక్షణా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

### మోకు కనకా రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి



జనగామ,మార్చి09(విజన్ ఆంధ్ర): కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సోమవారం జనగామ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్ష వహించగా జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ అమెరికా అధ్యక్షునికి చేతిలో కీలుబొమ్మలాగా మారి యుద్ధాలను ప్రోత్సహిస్తూ చమురూ స్థావురాలపై దాడులు చేస్తూ అనేకమైనటువంటి స్కూల్ ల పైన బాంబులు దాడులు చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న మోడీ మాత్రం నోరు మెదపడం లేదు అని, గ్యాస్ ధరను పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజల నడ్డి విడుస్తూ ఉన్నారు అని అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అంటే కేంద్ర ప్రభుత్వం మహిళలకు అనేకమైన రాయితీలు లేక బహుమతులు ఇస్తారని అనుకుంటే మహిళలపై పెద్ద గుదిబండ వేయడం ఏమిటి అని అన్నారు. దీనితోపాటు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కాబట్టి దేశంలోనికేంద్ర ప్రభుత్వం ఈ విధానాలు మార్చుకోకపోతే భవిష్యత్తులో మనుగడ సాగించలేదని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్ ,పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య, బూడిది ప్రశాంత్, శాఖా కార్యదర్శులు సురేష్, దామెర అబ్రహం, లింకన్ సిద్ధిరాల ఉపేందర్, ఎండి మునీర్, కొండ వరలక్ష్మి, అన్న బోయిన రాజు, స్వప్న, లక్ష్మి, గంగరబోయిన మల్లేష్, రాజ్ , చిన్నపాగ వెంకటరత్నం, కుంటి మురళి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో మార్చి 10 ( విజన్ ఆంధ్ర)జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు,ఆహారపదార్థాల నాణ్యత,పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు,



భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ,ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 09 మార్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలహుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కే. హైమవతి అధ్యక్షతన జరిగిన హుస్నాబాద్ మండల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి హుస్నాబాద్ మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహన పై మార్గ నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మండల స్థాయిలో వికేంద్రీకరిస్తూ,గ్రామస్థాయి లోకేంద్రీకరి స్తూరూపొందించడం జరిగిందని అన్నారు. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శిలు, మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ హుస్నాబాద్ మండలంలో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ,, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో ఈకార్యక్రమంనిర్వహించడం జరుగుతుంది. పరిసరాల పరిశుభ్రత పైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, సురక్షితంగా చేరుకోండి, సంక్షేమ కార్యక్రమాలు, పిల్లల భద్రత, డ్రగ్స్ కు నో, వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు,విద్యాసంబంధ కార్యక్రమాలు, యువత, క్రీడలు, మహిళల అభివృద్ధి, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ ఈ ప్రత్యేక పది అంశాలతో పాటుగా 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలుచేయాలనిఅన్నారుముఖ్యంగా వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సర్పంచులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అన్ని త్రాగునీటి వనరులను పరిశీలించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా మంజూరై వివిధ నిర్మాణ స్థాయిలలో ఉన్నా ఇండ్ల



నిర్మాణంపైప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని త్వరగా నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలునిర్వహించేలాచర్యలుతీసుకోవాలని,హుస్నాబాద్ ప్రజలకు వైద్య సేవల కోసం ప్రభుత్వంచే ప్రత్యేక జీవో తీసుకువచ్చానని ప్రైవేటు సురభి, ఆర్విఎం మెడికల్ కళాశాలలు, సిద్దిపేట ప్రభుత్వం మెడికల్ కళాశాల వారిచే హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు పీహెచ్సీల ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసివైద్యపరీక్షలునిర్వహించాలని,అవసరమైన వారిని ఆయా మెడికల్ కళాశాలకు తీసుకువెళ్లి వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారందరూ మంచిగా చదువుకోవడం వలననే ఆ స్థాయికి ఎదిగారని, గ్రామాలలో బడిఈడూ పిల్లలెవరు బడి బయట ఉండకుండా ప్రభుత్వ బడులలో చేర్పించాలని, సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచాలని అన్నారు. ప్రస్తుతం హుస్నాబాద్మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న 1700 మంది విద్యార్థుల సంఖ్యను 2500 పెంచాలని సూచించారు, అత్యధిక విద్యార్థుల ఎన్రోల్మెంట్ జరిగేప్రభుత్వపాఠశాలలలో మౌలికవసతులనుపెంపొందిస్తామని తెలిపారు. విద్యార్థులను చేర్పించి ప్రైవేటు పాఠశాలల బస్సులు రాని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక సూపిస్తానన్నారు. విద్యతోపాటుక్రీడలలోవిద్యార్థులనుప్రోత్సహించాలని, హుస్నాబాద్ లో ఇప్పటికే క్రీడల కిట్స్ అందించామని, స్టేడియం నిర్మించామని, క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల బారిన యువత పడకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులను సాధించవచ్చు అని వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలు ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంటలలో రైతులను ప్రోత్సహించాలన్నారు. మహిళల అభివృద్ధికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరా మహిళా శక్తి తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అవి మహిళలకుసమర్థవంతంగా అందేలా చూడాలని అన్నారు. పాత ఇజిఎస్ పేమెంట్స్ వెంటనే అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అతిముఖ్యమైనదని, ప్రజల ఆరోగ్యాన్నిహరించే ప్లాస్టిక్ బదులుగా 13 ఐటమ్స్ తో కూడిన స్టీల్ బ్యాంకులను అన్ని స్వయం సహాయ సంఘాలకు అందించడం జరిగిందని వాటిని కచ్చితంగా ఉపయోగించేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా దోహదం చేస్తుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఇది చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాలమేరకుసమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సాహాస్ స్వచ్ఛంద సంస్థ వారు హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు మంత్రి గారి చేతుల మీదుగా ఉచితంగామైక్ సెట్ లను అందించారు. పీఎం సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన ప్రచార రథంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు, తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం హాస్పిటల్ లో హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభించిన సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి

హన్మకొండ జిల్లా ప్రతినిధి మర్చి 9 (విషన్ ఆంధ్ర) కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు సీకేఎం హాస్పిటల్ వరంగల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి హెచ్ పి వి వ్యాక్సినేషన్ ని ప్రభుత్వ సికేఎం హాస్పిటల్ వరంగల్లో ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన డాక్టర్ బి సాంబశివరావు ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ హెచ్ పి వి 14 సంవత్సరాల పైబడిన వారు 15 సంవత్సరాల లోబడిన వారికి ఇస్తామని దీని వలన గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని తెలిపినారు. ప్రతి అర్హత కలిగిన కౌమార దశలో ఉన్న ఆడపిల్లలు తప్పనిసరిగా యు విన్ పోర్టల్ లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో నమోదు చేసుకొని ఈ వ్యాక్సినేషన్ తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని తెలిపినారు. మన వరంగల్ జిల్లాలో 9824 మంది ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలనుసార ప్రకారము ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సీకేఎం, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ సేవలు అందిస్తూ రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ద్వారా అవగాహన చేసుకొని వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని సూచించినారు. స్త్రీలు మానవ జాతి మనుగడ అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని వారి ఆరోగ్య బాధ్యత అందరం తీసుకోవాలని తెలిపినారు. సీకేఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి



మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిని యొక్క ప్రాధాన్యత ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్య ఆరోగ్యశాఖలోని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి అర్హత కలిగిన బిడ్డకు ఈ వ్యాక్సినేషన్ ఇప్పించడంలో వారి పాత్ర పోషించాలని తెలిపినారు. ఈ వ్యాక్సినేషన్ సురక్షితమైనది దీనిని తీసుకోవడం వలన భవిష్యత్తులో క్యాన్సర్ కు గురి కాకుండా క్యాన్సర్ మరణాలను కూడా తగ్గించవచ్చునని తెలిపినారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి , హెచ్పివి వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ ఈరోజు 08 మంది పిల్లలు వ్యాక్సినేషన్ తీసుకోవడం జరిగినదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సీకేఎం హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ లక్ష్మీదేవి, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ స్వరూప, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణ సుధా ,ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్, సంబంధిత డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ క్యాడర్ ఉద్యోగ సిబ్బంది, వ్యాక్సినేషన్ బెనిఫిట్ పొందే కౌమార దశ పిల్లలు, ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు

# కబ్జాదారుల నుండి మా ఇంటి స్థలాన్ని కాపాడండి

## అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్న పోలీసు,రెవిన్యూ అధికారులు



కడప, మార్చి (విజన్ ఆంధ్ర) 9 కబ్జాదారుల నుండి మా ఇంటి స్థలాన్ని కాపాడాలని మండలం కేంద్రంలోని కాజీపేట టౌన్ బలిజ వీధికి చెందిన ఇసూమ్ బాయ్ గారి కాసిం పీరా, సత్తార్ షావలి లు వేడుకున్నారు సోమవారం వారి ఇంటి స్థలానికి సంబంధించి కడప జిల్లా ఎస్పీ, కలెక్టర్ కు గ్రీవెన్స్ లో అర్జీద్వారా ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాజీపేట గ్రామంలోని సర్వేనెంబర్ 678/దీ లో 11 సెంట్లు ఇంటి స్థలం మా తండ్రి దావు సాహెబ్ పేరిట రిజిస్టర్ కాబడిందని తెలిపారు ఆ యొక్క స్థలాన్ని అన్నదమ్ములమైన మేము ఇరువురము పంచుకున్నామని అన్నారు అయితే మా స్థలానికి ఉత్తరభాగాన మాలే సుబ్బయ్య 12 సెంట్లు, దక్షిణ భాగాన 30 సెంట్లు కలదన్నారు మాలే సుబ్బయ్య మరణించిన అనంతరం అతని భార్య వారి కుమారుడు ఎం సుబ్బయ్య కలిసి 30 సెంట్లు స్థలాన్ని 35 సెంట్లుగా అక్రమంగా వేరే వారికి విక్రయించడం జరిగిందని తెలిపారు వారికి అక్కడ ా అశీ 678/దీ లో ఎలాంటి స్థలము లేదని తెలిపారు వారికి కల స్థలాన్ని పూర్తిగా అమ్ముకున్నారని చెప్పారు 3/23 లో ఇల్లు పైన తెలిపిన స్థలాన్ని 2005 లో 3 సెంట్ల స్థలాన్ని గీతా వాణి అని మహిళకు అమ్ముకోవడం జరిగింది అన్నారు 2011లో మా స్థలాన్ని ఫోర్జరీ చేసి దొంగ రిజిస్టర్ ద్వారా 45 సెంట్లుగా. రిజిస్టర్ చేపించుకున్నారని తెలిపారు ఈ విషయంపై స్థానిక రెవిన్యూ పోలీస్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవ డంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు మైదుకూరు సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నామని తెలిపారు కోర్టు వారు ఓఎస్ నెంబర్ 160/2025 గా కేసు నమోదు చేశారని తెలిపారు అదేవిధంగా సర్వేనెంబర్ 621 లో.8 సెంట్ల ఇంటి స్థలం గత 70 సంవత్సరాలుగా మా తండ్రి హయం నుండి ఇప్పటివరకు మా స్వాధీన అనుభవంలో కలదని అందులో వామిదొడ్డి, ఎరువుల దిబ్బలు వేసుకుంటూ ఉండినామని తెలిపారు అలాంటిది ఇప్పుడు అధికార పార్టీకి చెందిన కాజీపేట గ్రామంలో ఉండే గంగవరం సూర్య సుమన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, శివారెడ్డి, మునిరెడ్డి, బాల ఓబుల్ రెడ్డి, గిరి అను వారు దౌర్జన్యంగా మా ఇంటి పైకి వచ్చి దాడికి దిగుతూ మా స్థలం ఆక్రమించుటకు ప్రయత్నిస్తూ మా మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తిస్తూ చంపుతామని బెదిరిస్తూ ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి కబ్జాదారులపై కేసు నమోదు చేసి వారిపై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని లేనిచో మాకు ఛావే శరణ్యమని వారు ఈ సందర్భంగా తెలిపారు

## ప్రొఫెసర్ పదోన్నతులకు సన్మానం



ఖమ్మం మార్చ్ 9 (విజన్ ఆంధ్రా) ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల నుంచి ఇటీవల కళాశాల విద్య లో శాఖాపరంగా అసోసియేట్ ప్రొఫెసర్లనుంచి, ప్రొఫెసర్లు గా పదోన్నతి సాధించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లాను, డా.గరటయ్యగుప్తా బాటనీవిభాగం,డా.జె.అనురాధ తెలుగు,డా.సర్వేశ్వరరావు కామర్స్ విభాగాల వారిని స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా.కళాశాల విద్యలో వారి అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.బి.శ్రీనివాస్ కార్యనిర్వాహక, సభ్యులు ఎస్.రాంబాబు,దొడ్డాసుజాత, వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు.

## పెంచిన గ్యాస్ రేట్లను తగ్గించాలని దిష్టిబొమ్మ దగ్ధం




ఖమ్మం మార్చ్ 9 (:విజన్ ఆంధ్ర) ఈరోజు ఖమ్మం నగరంలోని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం ప్రగ తీశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వము గ్యాస్ రేట్లు పెంచి మహిళలను మోసగించిన పరిస్థితి ఉన్నది అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజే నే మహిళలకు గ్యాస్ రేట్లను పెంచి బహుమానంగా ఇచ్చిన పరిస్థితి ఉన్నది మహిళలను అన్నిరంగంలో రాణిస్తున్నారు అని చెబుతూ వికసిత్ భారత్ అంటూ మరోవైపు సామాన్యలకు భారంగా అవుతున్నటువంటి గ్యాస్ రేటు పెంచడం దుర్మార్గమైన చర్య అని వారన్నారు గ్యాస్ రేట్లు పెంచడం వల్ల నిత్యవసర వస్తువుల పెరిగే అవకాశాలుంటాయి సామాన్యులకు గ్యాస్ మీద వంట చేసుకోవాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి గా ఉన్నవి ఒకవైపు మహిళలను అన్నిరంగంలో రాణిస్తున్నారని చెప్తున్నటువంటి నరేంద్ర మోడీ పేదలను మరింత పేదలుగా చేస్తున్నటువంటి స్థితి ఉన్నది ఇప్పటికైనా పెంచిన గ్యాస్ రేటును తగ్గించి పేదలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేయడం జరిగింది ఈ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం ఝాన్సీ సుజాత స్వాతి లక్ష్మి అనురాధ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.



నిర్మల్ జిల్లా, మార్చి 09,(విజన్ ఆంధ్రా); ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలుపరచాలని పేర్కొన్నారు. త్వరలోనే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవ్వనున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్లి, విద్యార్థులతో మాట్లాడి వారికి సూచనలు చేయాలని తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

### 5కే రన్ లో పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్

మహబూబ్ నగర్ రూరల్ మార్చి 9 విజన్ ఆంధ్ర ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డిలు ప్రజలకు సూచించారు.సోమవారం 99 రోజుల కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా స్టేడియం గ్రౌండ్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు 5ఏ రాన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామంజులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ గుమాల మమత శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని పారిశుద్ధ్యం,ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తో ఉండాలని సూచించారు. సీనియర్ సిటిజన్ ఫారం సభ్యులు నేటి యువత కి ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారని ఆకాంక్షించారు. అధికారులు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ జ× అప్పయ్య. కార్పొరేషన్ కార్పొరేటర్లు, పోలీసు అధికారులు,అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ కు వెంటనే నిధులు కేటాయించాలి

### ఏప్రిల్ లో కరీంనగర్ రెడ్డి బహిరంగ సభ

### రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 09... పేద రెడ్డి యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు . ఈ మేరకు తిరుపతి రెడ్డి మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులలో కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే ఎప్రిల్ నెల చివరి వారంలో కరీంనగర్ లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల రణ భేరి పేర బహిరంగ సభ నిర్వహిస్తామని, ప్రభుత్వానికి తమ శక్తి చాటి చెప్తామన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం లోకి వచ్చిన వెంటనే రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి రూ.2000 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన కోరారు. కార్పొరేషన్ పై ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్ నిధుల సాధన లక్ష్యంగా ఏప్రిల్ మాసంలో భారీ బహిరంగ సభకు సన్నద్ధం మవుతున్నట్లు తెలిపారు .

## ప్రజావాణికి 96 దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



గద్వాల మార్చి 9 (విజన్ ఆంధ్ర)ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 96 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### పెంబి బ్లాకు ప్రగతిపై సెమినార్ వేదికగా ప్రసంగం

### ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో పెంబి ప్రగతి సాధ్యమైందని వెల్లడించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ జిల్లా, మార్చి 09,(విజన్ ఆంధ్రా);ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌళిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# గట్టు బ్లాక్ ను సమగ్రంగా అభివృద్ధి పరచడమే ధ్యేయం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల మార్చి 9 (విజన్ ఆంధ్ర)గట్టు బ్లాక్ ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఏ వన్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో రీజినల్ బెస్ట్ ప్రాక్టీస్ సెమినార్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన గట్టు మండలంలో విద్యా రంగంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండేదని, విద్యా ప్రమాణాల లోపం వంటి సవాళ్లను జిల్లా పరిపాలన యంత్రాంగం గుర్తించి, వాటిని అధిగమించేందుకు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు తీసుకుంటున్న పలు వినూత్న కార్యక్రమాలను సెమినార్‌లో ప్రస్తావించారు. విద్యా రంగంలో చేపట్టిన చర్యలలో భాగంగా విద్యా వాలంటీర్ల నియామకం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, విద్యార్థుల కోసం ప్రేరణాత్మక, అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం సమావేశాలు, బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్చేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు, అలాగే విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం కూడా పోషకాహారం అందించడం వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ చర్యల ఫలితంగా గట్టు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాక పరీక్షలలో మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. గట్టు మండలంలో రెండేళ్ల కిందట పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు 76 శాతం ఉండగా ప్రస్తుతం 10 శాతం ఫలితాలు అదనంగా సాధిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో 95 శాతానికి పైగా ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మరియు స్థానిక ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిపాలన యంత్రాంగం గట్టు బ్లాక్లో చేపట్టిన ఉత్తమ కార్యాచరణను అభినందిస్తూ నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు మెమెంటో అందజేశారు. అనంతరం నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ మాట్లాడుతూ గట్టు బ్లాక్ ను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి జోగులాంబ గద్వాల జిల్లా పరిపాలన యంత్రాంగం తీసుకుంటున్న సమగ్ర చర్యలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. సెమినార్ లో పాల్గొన్న ఆరు రాష్ట్రాల బృందాల నుంచి విద్యారంగంలో ఐదు రాష్ట్రాల ప్రతినిధులు ఉత్తమ ప్రదర్శన కనబరచగా అందులో తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా కు చెందిన గట్టు బ్లాక్ కూడా ఉండడం గర్వకారణమని కొనియాడారు. అనంతరం దక్షిణ జోన్‌కు చెందిన పలు రాష్ట్రాల అధికారులు పాల్గొని తమ జిల్లాలలో అమలు చేస్తున్న ఉత్తమ కార్యాచరణలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్, డిప్యూటీ సెక్రెటరీ గౌరవ్ కటీయార్, ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అనంత్ శేఖర్, వివిధ రాష్ట్రాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా అవగాహన పెంపొందించాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్ జిల్లా, మార్చి 09,(విజన్ ఆంధ్రా); ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు ప్రజలు అప్రమత్తం అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం, వరదల సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో అవగాహన కల్పించనున్నాయి. ఎన్డిఆర్ఎఫ్ బృందాల అవగాహన కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంతో పాటు, వరద ప్రభావిత మండలాలలో ముందస్తు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల దృష్ట్యా, వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రకృతి వైపరీత్యాల పట్ల ముందస్తు అవగాహన కల్పిస్తే, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాల నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలను, స్థానిక ప్రజా ప్రతినిధులను, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకల్యాణి, ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, లైజనింగ్ ఆఫీసర్ జగదీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ప్రభాకర్, డి ఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు



తెలకపల్లి, మార్చి9 (విజన్ ఆంధ్ర)శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు మండల కేంద్రమైన తెలకపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు గత ఐదు రోజులుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి ఆలయంలో మారుపాకుల కౌండిన్య గౌడ కులస్తులు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం దేవాలయం నుండి ఈదమ్మ గుడి వరకు ఈదమ్మ బోనంతో ఊరేగింపు గా ఘనంగా తరలి వెళ్లారు అనంతరం. దేవాలయం నుండి బొడ్రాయి వరకు అమ్మవారి కుండలతో ఊరేగింపుగా మహిళలు , భక్తులుపెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఎల్లమ్మ తల్లిని గంగకు తీసుకెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 09,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఎప్పుడు ఏ అవరమొచ్చినా తాను అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారం కోసమే ప్రతీ వారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోని తన క్యాంపు ఆఫీసు ప్రజా సేవ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కు ఆయన హాజరయ్యారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలనుండి తరలివచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాదర్బార్ లో తమ సొంత సమస్యలు , గ్రామ సమస్యలు, వార్డు, కాలనీల సమస్యలను కంది శ్రీనివాస రెడ్డి దృష్టికి తెచ్చారు. తమ సమస్యల పై ఆయనకు దరఖాస్తులు సమర్పించారు. ప్రజాదర్బార్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అప్లికేషన్ల డాటాను ఎప్పటికప్పుడు భద్రపరిచి క్లియరెన్స్ అప్డేట్ తెలుసుకునే అవకాశముందన్నారు. ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం శాయ శక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు మార్చి 09;విజన్ ఆంధ్ర ప్రతినిధిసోమవారం: కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 17, ఇందిరమ్మ ఇండ్లు 03, పెన్షన్ 15, ఉద్యోగల కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వాటిని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీరవెల్లి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పన




నిర్మల్ జిల్లా, మార్చి 09,(విజన్ ఆంధ్రా); తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో సోమవారం, సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంచార వాహనం ఏర్పాటు చేసి, నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, బ్యాంకింగ్ వ్యవస్థతో ముడిపడి ఉన్న వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రజలంతా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ ఓబమ్మ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 24వ డివిజన్, మర్లులో పర్యటించిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 9 విజన్ ఆంధ్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం 24వ డివిజన్ లో పారిశుద్ధ్య పనులను డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పర్యటించి సమస్యలను పరిశీలించారు . డివిజన్ లోని సమస్యలపై నేరుగా ప్రజలని అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 24వ కార్పొరేటర్ +.రాధ గోవర్ధన్ గౌడ్, 48 వ కార్పొరేటర్ కిషన్ నాయక్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించ పరిష్కరించడానికే గ్రామ ప్రజావాణి సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న



ములుగు మార్చి 09;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో నేడు సర్పంచ్ బానోత్,నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇకనుండి ప్రతి సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భారతి, ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, లాకావత్ ఈర్య, లిక్కి కుమారస్వామి, తేజావత్, హుని భూక్య మంజుల, రామావత్ సంధ్యారాణి , గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్

**రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు.**
**డిఫాల్ట్ మిల్లుల25 పెనాల్టీని12 వడ్డీని మాఫీ చేయాలి**
**ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు“ బాదం ప్రవీణ్“**



ములుగు మార్చి 09;విజన్ ఆంధ్ర ప్రతినిధి. సోమవారం తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ప్రజావాణిలోని జిల్లా రెవెన్యూ కలెక్టర్ వద్దకు వెళ్లి తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీలు, గోదాముల కొరత, ధాన్యం నాణ్యత సమస్యలు వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్లర్లు నష్టాల బాటలో ఉన్నారన్నారు. ప్రత్యేకంగా 2019-20 కరోనా కాలంలో ప్రభుత్వం ధాన్యం భారీగాకేటాయించడంతో చాలా రైస్ మిల్లులు సమయానికి సీఎంఆర్ బియ్యం అందించలేకపోయాయన్నారు. హమాలీల, గోదాముల కొరత వంటి కారణాల వల్ల ధాన్యం నిల్వలు ఎక్కువకాలం ఉండి నాణ్యత దెబ్బతిన్నదని, దీనివల్ల మిల్లర్లు భారీ నష్టాలను చవిచూశారని అప్పట్లో ధాన్యం మద్దతు ధర 1835 రూపాయలు ఉండగా ప్రస్తుతం 2025-26 నాటికి అది 2389 రూపాయలకు పెరిగిందన్నారు. ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, దీనితో పాటు ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ తో సహా 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని దీనిని ప్రభుత్వం పెద్ద మనసుతో మాఫీ చేయాలన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు మరియు కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ , 12 శాతం వడ్డీని మాఫీ చేసి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వం ను కోరింది. రైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని, ఈ రంగం క్షీణిస్తే రైతులు, కార్మికులు, రవాణా రంగం వంటి అనేక రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు “బాదం ప్రవీణ్ “ , అసోసియేషన్ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ఇళ్లు కోల్పోతున్న కుటుంబాలు పరిహారం కు కలెక్టర్‌కు విజ్ఞప్తి

సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో. ( మార్చి 09) సంగారెడ్డి మండలం పరిధిలోని కంది గ్రామం గుండా వెళ్తున్న జాతీయ రహదారి (యన్ హెచ్ -65) విస్తరణ పనుల కారణంగా గ్రామంలోని అనేక ఇళ్లు ప్రభావితమవుతున్నాయని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి విస్తరణలో భాగంగా కొన్ని ఇళ్లను కూల్చివేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో అనేక కుటుంబాలు తమ నివాసాలను కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కంది గ్రామానికి చెందిన బాధితులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించి తమ సమస్యలను వివరించారు. చాలా సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న మధ్యతరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ఈ ప్రాజెక్ట్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు తెలిపారు. హైవే విస్తరణ కోసం ప్రభుత్వం ఇళ్లు ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో బాధిత కుటుంబాలకు న్యాయమైన పరిహారం అందించాలని వారు కోరుతున్నారు. అలాగే ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు ప్రత్యామ్నాయంగా నివాస స్థలాలు (ప్లాట్లు) కేటాయించి పునరావాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. కంది గ్రామంలోని బాధితులు తమ సమస్యను ప్రభుత్వం గమనించి తగిన చర్యలు తీసుకోవాలని, పరిహారం, పునరావాసం కల్పించి తమకు న్యాయం చేయాలని కే.నాగరాజు,ఎం డి నాయమత్ ఖాన్.బాబురావు,బి.శ్రీనివాస్,బి. శ్రీకాంత్, సురేష్ చౌదరి,ఎం డి.సజ్జత్,మంగుల పవర్ కలెక్టర్ కోరారు.

# "సంగారెడ్డి, జనగాం,యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాల్యవివాహాల నిర్మూలనకు వేగం పెంచిన 'బాల్య వివాహ విముక్తి రథం"

## డాక్టర్ బండి సాయన్న, అధ్యక్షులు స్కోప్ సంస్థ

గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన అవగాహన రథం.
విద్యార్థులు, మతపెద్దలు, పంచాయతీలు, వివాహ సేవలందించే వర్గాలతో మూడు దశల్లో ప్రచారం.
బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి చట్టపరమైన అవగాహన.
బాల్యవివాహం అనేది పిల్లలపై అత్యాచారంతో సమానం ఇది చట్టపరంగా శిక్షార్హమైన నేరం.



భారత ప్రభుత్వం మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన 100 రోజుల తీవ్ర అవగాహన కార్యక్రమంలో భాగంగా 'బాల్య వివాహ విముక్త రథం' సంగారెడ్డి, జనగాం,యాదాద్రి భువనగిరి జిల్లాలలో గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ ప్రాముఖ్యమైన ప్రయాణం ముగిసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్ ) సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, తమ స్వచ్ఛంద ప్రయత్నాలకు సమాజం నుండి వచ్చిన విపరీతమైన స్పందన వల్ల సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలను బాల్యవివాహ రహిత జిల్లాలుగా మార్చే లక్ష్యం త్వరలోనే సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్కోప్ సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జే ఆర్ సి ) అనే దేశవ్యాప్తంగా 250కు పైగా స్వచ్ఛంద సంస్థలతో పనిచేస్తున్న అతిపెద్ద బాలల హక్కుల నెట్వర్కు భాగస్వామ్య సంస్థగా పనిచేస్తోంది. జిల్లాల్లో నిర్వహించిన బాల్య వివాహ విముక్తి రథాన్ని జనగాం జిల్లాలో డాక్టర్ కడియం కావ్య, ఎంపీ, సంగారెడ్డి జిల్లాలో శ్రీ మాధవనేని రఘునందన్ రావు, ఎంపీ, యాదాద్రి భువనగిరి జిల్లాలో శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీ ప్రారంభించారు. 30 రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో రథం మూడు జిల్లాల్లో



కలిపి మొత్తం 9,300 కిలోమీటర్లు ప్రయాణించింది. ఇందులో సంగారెడ్డి జిల్లాలో 3,450 కి.మీ, జనగాం జిల్లాలో 2,700 కి.మీ, యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,150 కి.మీ ప్రయాణించింది. ఈ ప్రచారం ద్వారా మొత్తం 1,100 గ్రామాలు చేరుకోబడ్డాయి (సంగారెడ్డి 485, జనగాం 250, యాదాద్రి భువనగిరి 365). అలాగే 5,32,750 మంది ప్రజలతో నేరుగా సంప్రదింపులు జరిగాయి (సంగారెడ్డి 2,18,250; జనగాం 1,32,000; యాదాద్రి భువనగిరి 1,82,500). అదేవిధంగా రథం 2,926 విద్యాసంస్థలను (సంగారెడ్డి 1,619; జనగాం 524; యాదాద్రి భువనగిరి 783) మరియు 2,419 మతపరమైన ప్రదేశాలను (సంగారెడ్డి 886; జనగాం 532; యాదాద్రి భువనగిరి 1,001) సందర్శించింది. ఈ సందర్భంగా 2,522 మంది మతపెద్దలు (సంగారెడ్డి 1,092; జనగాం 670; యాదాద్రి భువనగిరి 760) బాల్యవివాహాల వ్యతిరేక ప్రచారంలో భాగస్వాములయ్యారు. "చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా" కార్యక్రమం ప్రారంభమై ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2025 డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా 100 రోజుల అవగాహన కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్య సంస్థలు దేశంలోని 439 జిల్లాల్లో 'బాల్య వివాహ విముక్తి రథం' కార్యక్రమాలను ప్రారంభించి బాల్యవివాహాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాయి. ఈ రథం గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలు ఆరోగ్యం, విద్య, జీవనోపాధిపై కలిగించే దుష్ప్రభావాలను వివరించింది. అలాగే బాల్యవివాహం చట్టపరంగా శిక్షార్హమైన నేరమని ప్రజలకు స్పష్టంగా






తెలియజేసింది. రథం ప్రధాన రహదారులు, అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో పర్యటించగా, మోటార్సైకిల్ మరియు సైకిల్ ర్యాలీలు దూర ప్రాంతాలు, చేరుకోవడానికి కష్టమైన గ్రామాలకు చేరుకుని ఈ సందేశాన్ని చివరి గ్రామం వరకు తీసుకెళ్లాయి. స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్ ) అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ ఈ 100 రోజుల అవగాహన కార్యక్రమం బాల్య వివాహ విముక్తి రథాన్ని మార్పుకు నాంది పలికిన ఉద్యమంగా అభివర్ణించారు. "ఇది కేవలం ప్రతీకాత్మక ప్రయాణం కాదు. ఇది మార్పు కోసం సాగిన చైతన్య రథయాత్ర. ప్రజలు దీన్ని స్వాగతించి అభినందించారు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా బాల్యవివాహం ఒక సామాజిక చెడు మాత్రమే కాకుండా వివాహం పేరిట జరిగే బాలలపై అత్యాచారం అని అంగీకరిస్తున్నారు. ఇది చట్టపరంగా శిక్షార్హమైన నేరం. బాల్యవివాహం ఒక బాలిక భవిష్యత్తును నాశనం చేసి ఆమెను పోషకాహార లోపం, నిరక్షరాస్యత, పేదరికం అనే దుష్చక్రంలోకి నెడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, పరిపాలన మరియు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ ప్రచారం ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఒక ప్రజా ఉద్యమంగా మారిందని ఆయన తెలిపారు. అందరి సహకారంతో బాల్యవివాహాల నిర్మూలనకు చట్టం, రక్షణ మరియు బాధ్యత అనే సంకల్పాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ ప్రచారం మూడు దశల్లో నిర్వహించబడిందిమొదటి దశలో విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బాల్యవివాహాల హానికర ప్రభావాల గురించి తెలియజేశారు. రెండో దశలో మతపెద్దలను సంప్రదించి వివాహం జరిపే ముందు వధూవరుల వయస్సును ధృవీకరించాలని, బాల్యవివాహాలు జరపకుండా నిరాకరించాలని కోరారు. అలాగే క్యాటరర్లు, డెకరేటర్లు, బ్యాంక్వెట్ హాల్ యజమానులు, బ్యాండ్ వాద్యకారులు, గుర్రాల సరఫరాదారులు వంటి వివాహ సేవలందించే వారిని బాల్యవివాహాలకు సేవలు అందించవద్దని కోరారు. ఎందుకంటే బాల్యవివాహంలో ఏ రూపంలోనైనా సహకరించడం కూడా చట్టపరంగా శిక్షార్హమే. మూడో దశలో పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు మరియు వాటిని నిషేధించే చట్టాల గురించి వివరించారు.

# బాలికలు, మహిళల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు




గద్వాల మార్చి 9(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాలికలు, మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఉండవెల్లి మండలంలోని ఆ పరిషత్ హై స్కూల్లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బంది /ప్రమాద ఘటనలు, వాటిని ఎలా గుర్తించాలి, వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 కు సంప్రదించాలని సూచించారు. ఇట్టి సమయంలో కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు, మహిళల భద్రత, గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పి.సి.లు హనుమంత, యశ్వంత్, లోకేశ్వరీ హెడ్మాస్టర్ హేమలత, ప్రణీత కుమారి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కచ్ కంటి గ్రామంలో రైతు పోరుబాట

## పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కచ్ కంటి గ్రామంలో "రైతు పోరుబాట" కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు 50 శాతం కూడా అమలు కాలేదని అన్నారు. అలాగే ఫసల్ బీమా పథకం అమలు కోసం బడ్జెట్‌లో రూ. 3000 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు రూ. 3 కూడా విడుదల కాలేదని తెలిపారు. ఈ కారణంగా అకాల వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయం కొనసాగించడం కూడా కష్టంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు. అందువల్ల రైతులందరూ కలిసి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విధానసభలో నిలదీయడానికి తనకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతులను కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులందరూ ఐక్యంగా నిలబడి రైతుల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాల ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దయాకర్. రామదాస్ . మయూర్ చంద్ర. కార్తీక్ గ్రామ సర్పంచ్ దత్తు.. శ్రావణ్ స్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి జిల్లాలో విషాద ఘటన

## కరెంట్ తీగలకు రెండు ఏనుగులు బలి

తిరుపతి,మార్చి9 జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రావారి పాలెం మండలంలోని నెరబైలు అడవికి సమీపంలో వేటగాళ్లు వేసిన కరెంట్ ఉచ్చులో చిక్కి రెండు ఏనుగులు మృతిచెందాయి. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రావారి పాలెం మండలం నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లె ప్రాంతంలో వేటగాళ్లు అక్రమంగా కరెంట్ ఉచ్చులు వేశారు. అడవిలో నుంచి మేత కోసం పొలాల వైపు వచ్చిన రెండు గజరాజులు ఆ కరెంట్ ఉచ్చులో చిక్కి తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.

# ఐటీఐ కళాశాలలో ఉన్న అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న షార్ట్ టర్మ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఐటీఐ కళాశాలలో ఉన్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న షార్ట్ టర్మ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ, యువతకు ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు పొందడానికి నైపుణ్యాలు చాలా ముఖ్యమని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో అమలులోకి రానున్న ఎయిర్‌పోర్ట్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను తీసుకురానున్నాయని చెప్పారు. అందుకే యువత టెక్నికల్ మరియు వృత్తి పరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే అందరికీ సాధ్యంకావు, అందువల్ల యువత నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని, అలాగే ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. యువత ఐటీఐ మరియు ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలూరి గోవర్ధన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , చైర్పర్సన్ బండారి అనూష, కౌన్సిలర్. బిజెపి నాయకులు దయాకర్ ,రామదాసు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరం



బోథ్ ,మార్చి 09,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో ఆదిలాబాద్ రిమ్స్ నుండి ఆరు విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 400 పేషంట్లకు వైద్య సేవలు అందించి రోగులకు కావలసిన మందులు పంపిణీ చేయడంతో పాటు రక్త నమూనాలను సేకరించి టీ హబ్ కు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి మరియు డాక్టర్ ప్రియాంక ,సి హెచ్ ఓ అనితదేవి ,సూపర్వైజర్ కవిత,సంధ్య మరియు యం.ఎల్.ఎచ్.పి అనూష, అలేఖ్య సౌజన్య, సాయికుమార్ లు పాల్గొన్నారు హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, గోవింద్, జాదవ్ ప్రేమ్ సింగ్ ,గోవర్ధన్ మరియు ఫార్మసీ ఆఫీసర్

**అల్లం మనోహర్, మరియు ఏ.ఎన్.ఏం, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది**

# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 09 , (విజన్ ఆంధ్ర) మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా, శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నమహిళల ద్వారా ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా వైద్యారోగ్య, విద్యా, పోలీసు, అంగన్‌వాడీ రంగాల్లో మహిళలు అందిస్తున్న సేవలను కొనియాడారు. అంగన్‌వాడీ సూపర్వైజర్లు బాల్య వివాహాలను అరికట్టడంలో చూపుతున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని వివరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు మెరుగైన వైద్యం అందించడంపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నిన్నటి నుండి ప్రారంభమైన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లాలోని 14 నుండి 15 ఏళ్ల బాలికలందరికీ విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న మిల్లెట్ యూనిట్లు, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ తయారీ, జూట్ బ్యాగుల తయారీ వంటి స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు రాణించడం సంతోషకరమని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్షను అరికట్టి, వారికి పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించినప్పుడే 'వికసిత భారత్', 'తెలంగాణ రైజింగ్ 2047' కల సాకారమవుతుందని ఆకాంక్షించారు. మునిసిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇంటికే పరిమితం కాకుండా ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. తోటి మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికీ మనో ధైర్యాన్ని ఇస్తే మరింత ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించి వివిధ అవార్డులు పొందిన పెందూర్ శాంత బాయి, కుమార బాగు బాయి, మర్సుకోల కళావతి, రామ బాయి ఆదివాసీ మహిళలను కలెక్టర్, మునిసిపల్ చైర్ పర్సన్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహళలకు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ బహుమతులను అందజేసి, సంతకాల సేకరణ బోర్డుపై ఆయన సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సి అభివృద్ధి అధికారి సునీతకుమారి, కలెక్టరేట్ ఏవో వర్ణ, మహిళా కౌన్సిలర్లు ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందిస్తాయి..

- సినీ నటుడు, యాంకర్ బిత్తిరి సత్తి
- పామెన సంస్కృతి స్కూల్లో క్రీడా పోటీలు



చేవెళ్ల,మార్చి 09 (విజన్ ఆంధ్ర):క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని ప్రముఖ నటుడు, యాంకర్ కావలి రవికుమార్ (బిత్తిరి సత్తి) అన్నారు. పామెన సంస్కృతి స్కూల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉత్సాహపరిచారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెనలో ఉన్న సంస్కృతి స్కూల్‌లో 'న్యూ ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఘనంగా కొనసాగాయి. సోమవారం జరిగిన రెండో రోజు పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడా కార్యక్రమాన్ని బిత్తిరి సత్తి, పామెన కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బేగరి విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిత్తిరి సత్తి, పామెన కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తే భవిష్యత్తులో విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించగలరని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ రెహానా, సుకన్య, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహాగౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు, సీనియర్ పాత్రికేయులు రాజశేఖర్ రెడ్డి, బి. ప్రవీణ్ కుమార్, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి

హన్మకొండ జిల్లా ప్రతినిధి మర్చి, 9 ( విషన్ ఆంధ్ర )వరంగల్: ఎంజీఎం హాస్పిటల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పబ్లిక్ హెల్త్ & మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి ) ఎంజైమ్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో, అధ్యక్షురాలు శాంతి కుమారి అధ్యక్షతన ఎంజీఎం అకాడమిక్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజీఎం సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రా రెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా పీసీసీ జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంజీఎం క్సరామో లు డా. అశ్విని కుమార్, డా. మమత, డా. రాంబాబు, డా. శ్రీనివాస్,నర్సింగ్ సూపరింటెండెంట్ కడారి దయశీల మరియు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు,ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భాస్కర్ రావు,,, ఐ ఎన్ టి యు సి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ. సరళా రాణి, జనరల్ సెక్రటరీ ఎం. ప్రీతి సజిని,కోశాధికారి ఎం డి. సల్మా, వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్, ఉపాధ్యక్షురాలు ఎస్. రాజ్యలక్ష్మి, ముఖ్య సలహాదారు జి. ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని, మహిళల సాధికారతకు సమాజం మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎంజీఎం హాస్పిటల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళల సాధికారత దేశ ప్రగతికి పునాది అని అన్నారు. ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన పి ఆర్ సి , పెండింగ్ డి ఎ లు, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 350 మంది మహిళా ఉద్యోగినులకు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేసి సంబురాలు చేసుకోవడం జరిగింది. అలాగే మహిళా ఉద్యోగినులందరినీ శాలువాలు, పూల బొకేలు మరియు మెమెంటోలతో ఘనంగా సన్మానించడం . కార్యక్రమంలో ఎంజీఎం ఉద్యోగులు, వరంగల్ హనుమకొండ జిల్లాల ఫార్మసీ ఆఫీసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్ కనెక్ట్‌లో ఈ చలాన్ చెల్లింపులకు ఆదరణ

హైదరాబాద్, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ)కి చెందిన పూర్తి అనుబంధ సంస్థ ఎన్‌పీసీఐ భారత్ బిల్‌పే లిమిటెడ్(ఎన్‌బీబీఎల్) తమ భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌లో ప్రవేశపెట్టిన ఈ చలాన్ సేవకు మంచి స్పందన లభిస్తున్నట్లుఎన్‌బీబీఎల్(ఎన్ బీబీఎల్) ప్రతినిధి నూపూర్ చతుర్వేది సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2025 అక్టోబర్‌లో ప్రారంభమైనప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ పోలీస్ విభాగంలో 4.5 లక్షలకు పైగా ఈ చలాన్ లావాదేవీలు నమోదయ్యాయన్నారు. తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ పరిధిలో 1.3 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయని,ఈ సేవకు ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. ఫిబ్రవరి నెలలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా రూ.1,02,096 లావాదేవీలు, తెలంగాణలో రూ.22,882 లావాదేవీలు నమోదు అయ్యాయన్నారు. భారత్ కనెక్ట్ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన జరిమానాలను సులభంగా గుర్తించి డిజిటల్‌గా చెల్లించే సౌకర్యం అందుబాటులోకి రావడంతో ఈ వృద్ధి కనిపిస్తోందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు హైదరాబాద్‌లో డ్రోన్ ప్రచారం కూడా నిర్వహించారన్నారు. ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద ఇంటరాక్టివ్ స్క్రీన్‌లను డ్రోన్‌ల ద్వారా ప్రదర్శిస్తూ ఈ చలాన్ సేవపై ప్రచారం చేశారని, భారత్ కనెక్ట్‌లో ఈ చలాన్ కేటగిరీ గురించి ఈ నగరవ్యాప్త ప్రచార కార్యక్రమం మరింతగా అవగాహన పెంచిందన్నారు.

# గట్టు బ్లాక్ ను సమగ్రంగా అభివృద్ధి పరచడమే ధ్యేయం

గద్వాల :గట్టు బ్లాక్ ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఏ వన్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో రీజినల్ బెస్ట్ ప్రాక్టీస్ సెమినార్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన గట్టు మండలంలో విద్యా రంగంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండేదని, విద్యా ప్రమాణాల లోపం వంటి సవాళ్లను జిల్లా పరిపాలన యంత్రాంగం గుర్తించి, వాటిని అధిగమించేందుకు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంపొందించడంతో, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు తీసుకుంటున్న పలు వినూత్న కార్యక్రమాలను సెమినార్ లో ప్రస్తావించారు.విద్యా రంగంలో చేపట్టిన చర్యలలో భాగంగా విద్యా వాలంటీర్ల నియామకం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, విద్యార్థుల కోసం ప్రేరణాత్మక, అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం సమావేశాలు, బడి మానేసిన




విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్చేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు, అలాగే విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం కూడా పోషకాహారం అందించడం వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ చర్యల ఫలితంగా గట్టు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాక పరీక్షలలో మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. గట్టు మండలంలో రెండేళ్ల కిందట పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు 76 శాతం ఉండగా ప్రస్తుతం 10 శాతం ఫలితాలు అదనంగా సాధిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో 95 శాతానికి పైగా ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మరియు స్థానిక ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిపాలన యంత్రాంగం గట్టు బ్లాక్లో చేపట్టిన ఉత్తమ కార్యాచరణను అభినందిస్తూ నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు మెమెంటో అందజేశారు. అనంతరం నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ మాట్లాడుతూ గట్టు బ్లాక్ ను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి జోగులాంబ గద్వాల జిల్లా పరిపాలన యంత్రాంగం తీసుకుంటున్న సమగ్ర చర్యలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. సెమినార్ లో పాల్గొన్న ఆరు రాష్ట్రాల బృందాల నుంచి విద్యారంగంలో ఐదు రాష్ట్రాల ప్రతినిధులు ఉత్తమ ప్రదర్శన కనబరచగా అందులో తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా కు చెందిన గట్టు బ్లాక్ కూడా ఉండడం గర్వకారణమని కొనియాడారు. అనంతరం దక్షిణ జోన్‌కు చెందిన పలు రాష్ట్రాల అధికారులు పాల్గొని తమ జిల్లాలలో అమలు చేస్తున్న ఉత్తమ కార్యాచరణలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్, డిప్యూటీ సీక్రెటరీ గౌరవ్ కటీయార్, ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అనంత్ శేఖర్, వివిధ రాష్ట్రాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్, మోడల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్

## కేర్ టేకర్ అనుచిత ప్రవర్తనపై విద్యార్థినులు, సిబ్బంది ఫిర్యాదు విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, మార్చి 09 :( విజన్ ఆంధ్ర ) బాల్కొండ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని, మోడల్ స్కూల్ లను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ కేర్ టేకర్ ఎం.వీణ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, తమతో అనుచితంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థినులు, సిబ్బంది కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ విద్యార్థినులతో ప్రత్యేకంగా భేటీ అయి, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేర్ టేకర్ రెగ్యులర్ గా విధులకు హాజరు కారని, తమ బాగోగుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, హాస్టల్ లో నీటి కొరత తీవ్ర స్థాయిలో నెలకొని ఉన్నప్పటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని, కేర్ టేకర్ అసంబద్ధ వైఖరి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని బాలికలు ముక్త కంఠంతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సదరు కేర్ టేకర్ తమను కూడా పరుష పద జాలాలతో దూషిస్తూ, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని మోడల్ స్కూల్ సిబ్బంది సైతం కలెక్టర్ ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, మోడల్ స్కూల్ కేర్ టేకర్ వీణ తీరుపై తక్షణ విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జీ.ఈ.సీ.ఓ భాగ్యలక్ష్మి, ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు విచారణ జరిపి నివేదిక సమర్పించారు. వారి నివేదిక ఆధారంగా కేర్ టేకర్ వీణను విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ



చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, విద్యార్థుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. మోడల్ స్కూల్ లో నీటి కొరతను శాశ్వతంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి సిబ్బంది హాజరును పరిశీలించారు. పదవ తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులకు గణితంలో పలు ప్రశ్నలు వేసి, వారి అభ్యాసనా సామర్థ్యాలను అంచనా వేశారు. సరైన సమాధానాలు చెప్పిన బాలికలను అభినందిస్తూ, చాక్లెట్ బాక్సులు అందజేశారు. పరీక్షలు సమీపించినందున ఏకాగ్రతతో చక్కగా చదువుకోవాలని, కేవలం పాస్ మార్కులు కాకుండా అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించాలని స్ఫూర్తి కలిగించారు. గతేడాది 100 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యిందని ప్రిన్సిపాల్ తెలుపగా, ఈసారి కూడా శత శాతం ఫలితాలు వచ్చేలా విద్యార్థినులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. తాను మరోమారు ఆకస్మిక తనిఖీకి వస్తానని, పాఠశాల నిర్వహణను మరింతగా మెరుగుపరచాలని అన్నారు.

# డివిజన్ల లో ప్రతి కాలనీ, బస్తీకి రోడ్లు, డ్రైనేజీలు దశల వారీగా వేయించే బాధ్యత నాది

## 2.47 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 9 ( విషన్ ఆంధ్ర)వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధి లోని కడిపికొండ, రాంపేట, కుమ్మరిగూడెం, తరాలపల్లి గ్రామాల్లో సుమారు 2 కోట్ల 47 లక్షల రూపాయలు నిధులతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణం పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు స్థానిక కాలనీ వాసులతో కలిసి కలియ తిరుగుతూ వారి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన పలు గ్రామాల అభివృద్ధే ద్యేయంగా దశల వారిగా అంతర్గత రోడ్డు & డ్రైనేజ్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని అన్నారు. నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం,నూతన ఆవిష్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు..పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలు అమలు ముందుకు వెళు_న్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారుఈ కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సట్ల సాధనందం గౌడ్ ,మాజి పాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్మెట వెంకటరమణ,డివిజన్ మహిళా అధ్యక్షులు నర్మెట కృష్ణవేణి,మాజి సర్పంచ్ యాదవ్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్, దాడబోయిన రాజు యాదవ్, ఎం.డి బషీర్, మాతంగి రవి, డివిజన్ నాయకులు సాంబయ్య, నక్కల యాదగిరి, రాజా మల్ల రెడ్డి, వేణు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి కార్తీక్, కృష్ణ, బస్కె ప్రణయ్ తదితరులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలి

## -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 9,(విజన్ ఆంధ్ర):ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై హౌసింగ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, విద్యా శాఖ అధికారులతో సోమవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలలో ఇప్పటికే మంజూరు అయినా (10181) వివిధ దశలలో నిర్మాణం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనలు, ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు మంజూరు చేసి వివిధ దశలలో ఉన్నందున లబ్ధిదారులను చైతన్యపరచి వెంట వెంటనే నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని సూచించారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా లక్ష్యం 3682 కాగా, మార్చి మాసం చివరి వరకు 2వేల గృహాలు, మే మాసం చివరి వరకు 1682 గృహాల ప్రవేశ ఏర్పాట్లు చేయాలని పండగ వాతావరణం లో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికే బెస్మెంట్, స్లాబ్, వివిధ దశలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండ్లకు బిల్లులు మంజూరు చేయాలని ఆదేశించారు. అర్హులై,నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక రుణ సహాయం అందించి ఇంటి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఈ మార్చి నెలలో సూచించిన లక్ష్యం మేరకు గృహప్రవేశాలు చేయించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఈనెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, వివిధ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థుల విద్యాసామర్థ్యాలను సబ్జెక్టుల వారిగా మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, హిందీ, లలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,పిల్లల హాజరు వివరాలు ఫేషియల్ రికగ్నేషన్ హాజరు నమోదు చేయాలని, ముందస్తు అనుమతితో సెలవు, ఓడిలపై వెళ్లాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సబ్జెక్టుల వారిగా ప్రధాన కార్యాలయంలో కోఆర్డినేటర్లు నియమించి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హన్మనాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏసీజీ శ్రీరాములు, సుధాకర్ పూర్ణచందర్, సంతోష్, వివిధ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం సరిగా అందేలా చర్యలు తీసుకోవాలి

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బచ్చన్నపేట మార్చి 09 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన విధానాలను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి, వారిచే పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనలో నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. అలాగే పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకొని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదే విధంగా లబ్ధిదారులతో మాట్లాడి, త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకొని, ఉగాది పండుగకు గృహ ప్రవేశం చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో ఇళ్ల నిర్మాణం జరగాలని, పనులు ఆలస్యం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్లపై చెత్త




పేరుకుపోకుండా ప్రతి రోజూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెత్తను సమయానికి సేకరించి డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు వంటి పోషకాహార పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు, ఆరోగ్య పరీక్షలు, బరువు, ఎత్తు నమోదు వంటి అంశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అలాగే తానే స్వయంగా చిన్నారుల బరువును తూగి, ఎత్తును కొలిచారు. గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారంపై అధికారులను అడిగి తెలుసుకొని, సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో డీపీఓ వసంత, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, డీఎల్పీఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ మమత, ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

## బాలికల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వ ముందడుగు



బచ్చన్నపేట మార్చి 09 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 9 నుండి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్నివైద్యులు నిర్వహించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా పలువురు బాలికలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడారు. భవిష్యత్తులో మహిళలకు సోకే ప్రమాదకరమైన గర్భాశయ క్యాన్సర్‌ను అరికట్టడానికి ఈ హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని వారు తెలియచేసారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయల ఖరీదు చేసే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని వారు వెల్లడించారు వ్యాక్సిన్ వేయించుకున్న తర్వాత చిన్నపాటి జ్వరం లేదా నొప్పి రావచ్చునని, దీనికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సృజన,ఆదిలక్ష్మి ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మహిళా దినోత్సవ వేడుకలకు మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ గారికి ఆహ్వానం

## మార్లవాయి గ్రామానికి గర్వకారణం

## రాష్ట్రపతి సమక్షంలో జరిగే కార్యక్రమానికి హాజరు



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలం, మార్లవాయి గ్రామపంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభ గారికి ఢిల్లీలో నిర్వహించనున్న ఉమెన్స్ డే కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ మార్లవాయి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దినందుకు ఆమెకు ఈ గౌరవం లభించింది. ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు మార్చి 8 నుండి 11వ తేదీ వరకు జరుగనున్నాయి. మహిళల సాధికారత, సమాన హక్కులు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం, సమాజంలో మహిళల పాత్రను గుర్తించి గౌరవించడం కూడా ఈ కార్యక్రమాల ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. సర్పంచ్ కనక ప్రతిభ గారి నాయకత్వంలో మార్లవాయి గ్రామపంచాయతీ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు సాధించింది. అంతేకాకుండా ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందడంతో పాటు ఐఎస్ఓ సర్టిఫికేట్ కూడా పొందింది. ప్రస్తుతం రెండోసారి సర్పంచ్‌గా కొనసాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సహా పలువురు ఉన్నత ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారతపై చర్చలు, ఉత్తమ సేవలు అందించిన మహిళలకు సన్మానాలు, అవగాహన సమావేశాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు సర్పంచ్ కనక ప్రతిభ గారు రేపు మధ్యాహ్నం 3 గంటలకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరనున్నారు. మార్లవాయి గ్రామపంచాయతీకి ఈ అవకాశం రావడం గర్వకారణమని జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కనక ప్రతిభ గారికి అభినందనలు తెలిపారు.

# విధిగా హెచ్ పీ వీ టీకా ను వేయించాలి



కల్లూరు,మార్చి09(విజన్ ఆంధ్ర) స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో కిషోర బాలికలకు గర్భాశయ క్యాన్సర్ ను నివారించే హెచ్ పి వి వ్యాక్సిన్ ను మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు అందరికీ తల్లిదండ్రులు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి టీకాను వేయించాలని గర్భాశయ క్యాన్సర్ నుండి కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ పురపాలిక వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి వార్డు కౌన్సిలర్ శ్యామల,వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ నవ్య కాంత్, తాసిల్దార్ పులి సాంబశివుడు,మున్సిపల్ కమిషనర్రామదుర్గారెడ్డిసిడిపిఓ నిర్మల జ్యోతి,వైద్య సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

ఖమ్మం అర్బన్ మార్చి 09 (విజన్ ఆంధ్ర) స్థానిక మంచికంటి హాల్ నందు బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి యన్ గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన వక్తగా విచ్చేసిన బోడేపూడి విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు కుట్టు మిషన్ మహిళలు పోరాటం చేసి సాధించుకున్న హక్కుల రోజని దీనికి నాయకత్వం వహించిన క్లారా జెట్కిన్ లాంటి మహోన్నత మహిళా యోధురాలిని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం మనకందరికీ ఉండాలని.నేడు మహిళలకు వచ్చిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం ల పై పోరాటాలు చేయాల్సిన అవశ్యకత మన ముందు ఉన్నదని. నేడు జరుగుతున్న యుద్ధం వలన జరుగుతున్న నష్టాలు మహిళలపై పడే ఆర్థిక భారాల గురించి వివరించారుబోడేపూడి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ద్వారా ఉచిత మెడికల్ క్యాంప్, ఉచిత కుట్టు మిషన్ కేంద్రం, కంప్యూటర్ శిక్షణా కేంద్రం మరియు హాస్టల్ నడుపుతున్నారని అదేవిధంగా మహిళలకు అనేక అవగాహన కార్యక్రమాలు మరియు ఆటలు పాటలతో ఉత్తేజపూరిత కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు భాగాన ఉంటుందని తెలియచేశారు..ఈ కార్యక్రమంలో అనంతరం విజ్ఞాన కేంద్రంలో పనిచేస్తున్న శ్రామిక మహిళలకు మరియు కుట్టు మిషన్, కంప్యూటర్ నేర్పే నిర్వాహకులు ప్రమీల, రూపలకు చిరు సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో వాసిరెడ్డి దయానంద్ పి ప్రమీల పి ఝాన్సీ కుమారి జి శ్రీదేవి టి వెంకట్రావు రూపా వాసిరెడ్డి వీరభద్రం నాగేశ్వరరావు నెల్లూరి వీరబాబు శివ నారాయణ ఎస్.కె అఫ్జల్ జాన్ అనూష శ్రీలత వెంకటలక్ష్మి భూలక్ష్మి కోటీశ్వరి లాలమ్మ అనూష శ్రీదేవి కుట్టు మిషన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ యూజీడీ

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**రూ.5257 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి పరిపాలన అనుమతి.**

**రెండేళ్లలోనే భారీ అభివృద్ధి పనులు పూర్తి చేశాం**

**బాణసంచా పేల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ నేతలు..**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మర్చి 9 ( విషన్ ఆంధ్ర ) ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అనివరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి,డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. ఇది ఒక్కరి కృషి కాదని, ప్రజల ఆశీస్సులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు. గతంలో ఎంతోమంది నాయకులు రాజకీయ స్వలాభాల కోసం మాత్రమే పనిచేశారని, కానీ అభివృద్ధి విషయంలో మాత్రం ప్రజలను నిరాశపరిచారని విమర్శించారు.వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని గత పాలకులు ఎన్నోసార్లు చెప్పినా ఆచరణలోకి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు.వరంగల్ త్రినగరికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఏర్పాటు, నగర మాస్టర్ ప్లాన్ అమలు వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.5257.20 కోట్ల నిధులను కేటాయిస్తూ జీఓ నెంబర్ 322 ద్వారా పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైందని, క్షేత్ర స్థాయిలో ప్రముఖ సంస్థ ద్వారా పూర్తి ప్రణాళికతో తయారు చేయించినట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే అనేక కీలక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు వేగంగా భూసేకరణ చేపట్టి రూ.309 కోట్లకు పైగా నిధులు కేటాయించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. "ఊర్లో పెళ్లికి కుక్కల అరుపులు అన్నట్లు" వారి వ్యాఖ్యలు ప్రజల్లో ప్రాధాన్యం పొందవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభిస్తే వాటిని చూసి ఇతర పార్టీలు పాలాభిషేకాలు చేసుకోవడం విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసి భూములను సేకరించి ఫ్యాక్టరీ నిర్మాణానికి కేటాయించినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అనేక హామీలను గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయలేకపోయాయో చెప్పాలని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ మొద్దు నిద్రలో ఉండి ఇతరులు చేసిన పనులను తామే చేసినట్టు చెప్పుకుంటుందని విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక చట్టాలకు ముందుండి మద్దతు ఇచ్చిన ఘనత కూడా అప్పటి పాలకులదేనని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాలపట్టికతో అమలు చేసి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించడం వల్ల అభివృద్ధి కొంత వెనుకబడిందని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. గత పదేళ్లలో వారు తెచ్చిన నిధులు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో తెచ్చిన నిధులు ఎన్ని అన్నది ప్రజల ముందు చర్చించేందుకు సిద్ధమని తెలిపారు.తమ ప్రభుత్వ హయాంలో ఏ టెండర్ ప్రక్రియలోనూ అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమిషన్ల కోసం పనులను ఆలస్యం చేసే పరిస్థితి తమ పాలనలో లేదని స్పష్టం చేశారు. ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు వారికి జవాబుదారీతనంతో పనిచేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వాలు జీఓలను పాంప్లెట్ల మాదిరిగా జారీ చేశాయని, కానీ తమ ప్రభుత్వం జారీ చేసిన ప్రతి జీఓ అమలు అయ్యేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు.జిల్లా ప్రజల ఆశీస్సులతో కేవలం రెండేళ్లలోనే ఇంత అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అందరూ హనుమకొండ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**మహిళలు అన్ని రంగాల్లో ముందంజ**

**ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, మార్చి09(విజన్ ఆంధ్ర): మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డి, చిల్పూరు బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రావు, గ్రంథాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ మారుజోడు రాంబాబుతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు.ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరు మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళలు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎందరో మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారన్నారు. అందులో ప్రధానంగా భారతదేశంలో సావిత్రి భాయి పూలే, దుర్గాబాయి దేశ్ముఖ్ విద్యాలయాలను నెలకొల్పి, బాలికా విద్య కొరకు కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే శిస్తుకు వ్యతిరేకంగా కాకతీయ రాజులకు ఎదురు తిరిగిన ధీరవనితలైన సమ్మక్క - సారక్కలు స్ఫూర్తిదాయకమన్నారు. భూమి కోసం - భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎంతగానో కొనియాడారు.నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, కోట్లలో వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాలు ఉన్నాయని, అది దేశానికే చాలా గర్వకారణమని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యవస్థను విస్తరించడంతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు.నిజమైన మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. ఓ తండ్రి తన కుమార్తెకు "నీ కలలు కూడా అంతే ముఖ్యమైనవి" అని చెప్పినప్పుడు అది ప్రారంభమవుతుందని, పాఠశాలలో బాలికలను ప్రశ్నలు అడగడానికి, పోటీపడడానికి, నాయకత్వం వహించడానికి ప్రోత్సహించినప్పుడు అది ప్రారంభమవుతుందని, అలాగే సమాజంలో మహిళల భద్రత కేవలం వారి సమస్యగా మాత్రమే కాకుండా అందరి బాధ్యతగా భావించినప్పుడు అది నిజంగా ఆచరణలోకి వస్తుందని తెలిపారు.తదనంతరం జిల్లా అధికారులను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదే విధంగా వివిధ శాఖల ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కోదండరాములు, డీసీపీఓ రవికాంత్, మిషన్ శక్తి కో-ఆర్డినేటర్ శారద, పలు శాఖల జిల్లా అధికారులు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాలి**

**ప్రజావాణి లో 119 దరఖాస్తులు స్వీకరణ**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 9 విజన్ ఆంధ్ర ప్రజావాణి ఫిర్యాదులను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారుకలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 119 పిర్యాదులు స్వీకరించారుఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలా కాకుండా ఒక శాఖ నుండి మరొక శాఖకు అర్థం లేకుండా దరఖాస్తులను పంపించడం సరైన పద్ధతి కాదని ఆమె స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, డీఆర్డీఏ, ప్రణాళిక శాఖ, గనుల శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివరణ కోరారు. వచ్చే వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.అనంతరం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ , జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షిస్తారని, పంచాయతీ స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. నూతన జిల్లా కలెక్టర్ ను జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు జగపతి రావు, ఎం. బాలయ్య, అశోక్ కుమార్, నాగభూషణం, కోటి రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియలను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలగుచ్చాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జడ్.పి.సి. ఈ .ఓ ,ఇంచార్జిడి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తులపై మహిళలకు ప్రదర్శన



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 9 విజన్ ఆంధ్ర వ్యవసాయ ఉత్పత్తులపై మహిళలకు మెగా రైతు మేళ నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (PJTSAU), రాజేంద్రనగర్లో మార్చి 8,9 తేదీల్లో నిర్వహించిన మెగా రైతు మేళాకు క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా మహిళ రైతులు సోమవారం పాల్గొన్నా రు.ఎరాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ మేళాను విశ్వవిద్యాలయం మొదటి ప్రధాన కార్యక్రమంగా చేపట్టింది. ఈ ప్రదర్శన ముఖ్యంగా 'రైతు సంక్షేమం' మరియు 'మహిళా సాధికారత' అనే ఇతివృత్తాలతో సాగింది.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర పరిశ్రమలు,ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎమహిళా సాధికారత: రాష్ట్ర వ్యవసాయ రంగంలో 55% కంటే ఎక్కువగా ఉన్న మహిళా రైతులను బలోపేతం చేయడంపై ఈ మేళా ప్రత్యేక దృష్టి సారించింది.ఎమహబూబ్ నగర్ మాళా రైతుల సందర్శనలి: మార్చి 9వ తేదీ సోమవారం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహిళా రైతులు క్షేత్రస్థాయి పరిశీలన (Elposure Visit) కోసం ఈ మేళాకు హాజరయ్యారు.ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణలులి:సాంకేతికత మరియు ఆవిష్కరణలులి: వ్యవసాయంలో డ్రోన్ల ద్వారా మందుల పిచికారీ, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), మరియు ఐఓటీ (IoT) పరికరాల పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు.ఎసుస్థిర వ్యవసాయం: రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించేలా ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు.ప్రదర్శన స్టాళ్లు: దాదాపు 70-80 స్టాళ్ల ద్వారా ఆధునిక యంత్రాలు, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రదర్శించారు.ఎముఖాముఖి చర్చలు: సాగులో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించుకోవడానికి శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులతో నేరుగా చర్చించే అవకాశం కల్పించారు.పంటల వైవిధ్యం: కేవలం వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ప్రత్యామ్నాయ లాభదాయక పంటల సాగుపై మార్గదర్శకత్వం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**ప్రమాదాలు చోటు చేసుకుంటున్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు వద్ద రోడ్డు విస్తరణ చేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హసన్ పర్తి వద్ద బ్లాక్ స్పాట్స్ ను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ - రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులకు ఆదేశం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మర్చి 9 ( విషన్ ఆంధ్ర ) : వరంగల్ కరీంనగర్ ప్రధాన జాతీయ రహదారిలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో వరంగల్ కరీంనగర్ మార్గంలో ఉన్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ప్రమాదకరంగా ఉన్న బ్లాక్ స్పాట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ( దిశా ) సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలు, జరుగుతున్న ప్రాణ నష్టం పై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత అధికారులకు తెలియజేయగా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ అక్కడికక్కడే సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణతో ప్రమాదాలు తగ్గుతాయి కాబట్టి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు , సాగునీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ సమీకృతజిల్లాకార్యాలయాలసముదాయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం లతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 44 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అందరూ పరిసరాల పరిశుభ్రత పై పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా ఆయా కార్యాలయాల్లో ఫైళ్లనుసక్రమంగానిర్వహించాలని, పెండింగ్ ఫైల్స్ ఏమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

**శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష**

**ప్రజావాణికి 352 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 09 (విజన్ ఆంధ్ర) ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం

**శ్రీరంగాపురం మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి హాజరైన**
**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకి ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న అందరికీ సంబంధిత స్థానం కల్పించడం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం పార్టీ తరఫున నిర్వహిస్తున్న ఈ ఎన్నికలో బూత్ స్థాయి అధ్యక్షులను నియమిస్తున్నామని బూతు స్థాయి అధ్యక్షుడికి గ్రామ అధ్యక్షుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని వారు గ్రామ సర్పంచ్ తో సమానమని ఆ విధంగా పార్టీని బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ నేడు ముందుకు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఒక్కొక్క కమిటీలో 21 మంది ఉంటారని ఆ విధంగా కమిటీ ఏర్పాటు ఉంటుందన్నట్లు వారు తెలిపారు. పార్టీ లో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వకుండా నిర్లక్ష్య వహించే వారి మాటలు అలాంటి వారిని దూరం పెట్టడం మంచిదని వారు చెప్పారు. ఎక్కడ పార్టీ కార్యక్రమం జరుగుతుందని తెలిసిన వెంటనే స్థానిక నాయకులందరూ తప్పకుండా హాజరయ్యే విధంగా ఉండాలని వారు సూచించారు. అందరూ ఒకటే మాటగా ఉంటూ ముందుకెళితే దేన్నైనా సాధిస్తామని ప్రతిపక్షాలకు ఎక్కడ కూడా తావు లేకుండా ప్రతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు యువకులు కలిసి రావాలని వారు సూచించారు. నేడు ఎన్నుకునే వారికోసం పార్టీ తరపున ప్రత్యేకంగా ఉంటే జూమ్ కాల్ వాట్సాప్ లాంటి వాటిపై అవగాహన కల్పించుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మండల కమిటీకి సంబంధించిన ఆశావాహుల పేర్లను వారు నమోదు చేసుకున్నారు మండల కమిటీని వెంటనే ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దిలేటి, జిల్లా మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు రాములు యాదవ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, రాదీజ జనరల్ సెక్రెటరీ కోట్ల రవి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, న్యాయవాది తిరుపతయ్య మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# సిద్దిపేట జిల్లా కేంద్రం ప్రజావాణిలో 169 అర్జీలు వచ్చాయి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి09 మార్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగాపరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 169 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఏఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**
**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీ లో పరిశుభ్రత కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్**
**భూత్పూర్ కె.జి.బి.వి తనిఖీ**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 9 విజన్ ఆంధ్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా భూత్పూర్ మున్సిపాలిటీ పర్యటించి పరిశుభ్రత కార్యక్రమాలు పరిశీలించారు. మున్సిపాలిటీలో పంచవటి హోటల్ ,కె.జి.బి.వి సందర్శించి చెత్త సేకరణ గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజుశ్రీ తడి,పొడి చెత్త వేరు చేయాలని, తెలిపారుఅనంతరం కె.జి.బి.వి ని సందర్శించారువిద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా వంట శాలను పరిశీలించారుమధ్యాహ్నం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అన్నం మెత్తగా ఉండడం గమనించివంట శాల లో వండే కుక్ లకు వంట సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పదవ తరగతి వెళ్ళారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా ఆరా తీశారు.పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఆందోళన చెందకుండా బాగా చదివి పరీక్షలు మంచిగా రాయాలని అన్నారు. ఏ సబ్జెక్టు లోనైనా విద్యార్థినులకు సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.పరీక్షల్లో మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్రీయ బాల్ స్వాస్థ్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం కలెక్టర్ గమనించారు కె.జి.బి.వి లో మొత్తం 270 మంది విద్యార్థిని లు ఉన్నారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు.రోజు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తారని వైద్య శాఖ అధికారులను తెలుసుకున్నారు.రోజు 70 మందికి నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థిని లకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.విద్యార్థిని ల హిమోగ్లోబిన్ పరీక్ష లో వారి స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. హిమోగ్లోబిన్ తగ్గితే బలహీనత,నీరసం వస్తుందని,హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వారు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

# లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

గద్వాల: ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని మొదటి అదనపు ప్రధాన న్యాయమూర్తి ఎస్.రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఠాణాలు, కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరిచి క్రిమినల్ కేసుల రాజీ విషయమై వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాజీ మార్గమే రాజామార్గమని కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు సమయం వృథా కాకుండా రాజీద ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి టి లక్ష్మి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎ. వి.హెచ్ పూజిత మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉదయ నాయక్ అడిషనల్ ఎస్పీ శంకర్ ఏపిపి భవాని ఆయా స్టేషన్లో ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసైండ్ భూములను రక్షించి పేదలకివ్వాలి

## వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మర్చి 9 (విషన్ ఆంధ్ర) హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామ రెవెన్యూ శివారు సర్వే నంబర్ 324 లో గల ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని ఆక్రమించుకున్న వారిని కఠినంగా శిక్షించాలని, ఆక్రమణదారుల అక్రమ పట్టాలను రద్దు పరచి గ్రామంలోని నిరుపేదలకు అట్టి భూమిని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామానికి సంబంధించిన నిరుపేదలతో, లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోరాట కమిటీ నాయకుడు మాదాసి యాకోబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కె. లక్ష్మణ్,జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.1994 లోనే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీ ద్వారా 121.27 ఎకరంల సీలింగ్ భూమిని 73 మంది పేదలకు అసైన్డ్ చేసి ఉండగా అంటే అసైన్మెంట్ భూమిని అసైనిదారుడు తప్ప ఇతరులు ఎవరు స్వాధీనపర్చుకోవడానికి వీలు లేదని, అట్టి భూమిని కొనడానికి అమ్మటానికి కూడా వీలు లేదని చట్టం చెబుతున్నప్పటికీ ఇట్టి భూమిని ధనవంతుల పేరుట అధికారులు పట్టా పాస్ పుస్తకాలు జారీ చేసి ఉన్నారని, సుమారు 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ అసైన్డ్ భూమి నేడు కబ్జాదారుల చేతుల్లో ఉన్నదని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. గత 20 సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన దళితులు ఇతర నిరుపేద కుటుంబాల వారు అట్టి భూమి కోసం అనేక విధాలుగా ప్రభుత్వాన్ని విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోగా ధనవంతులకు ఎట్లా పట్టాలు చేస్తారని ఈ సందర్భంగా నాయకులు ప్రశ్నించారు.అత్యంత విలువైన ఈ భూమిని పలుకుబడి కలిగిన ఒక వ్యక్తి తన రాజకీయ అండదండలతో పొందటం చాలా నేరమని అన్నారు.తక్షణమే అట్టి అక్రమ పట్టాలను రద్దు పరచాలని, ఆక్రమణదారులకు సహకరించిన వారిపై - ఆక్రమణదారుపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని గ్రామంలోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.ఈ విషయంలో అధికారులు త్వరితగతిన చర్యలకు పూనుకోక పోతే అదే గ్రామంలోని పేదలను సమీకరించి అట్టి భూములపై ప్రత్యక్ష పోరాటానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కలెక్టరేట్ ముందు జరిగిన ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు ఇదే విషయంపై వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు. కలెక్టర్ ఇతర అధికారులు సానుకూలంగా స్పందించినప్పటికీ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి, సీనియర్ నాయకులు మోతలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజం,బొట్టు బిక్షపతి, అలవాల రాజు, జూకంటి పద్మ, మాదాసు సుధాకర్, కోటి, ఎడ్ల యాకన్న, సింగారపు చందు, హనుమకొండ కోమల, మచ్చ ఎల్లమ్మ, మాదాసు రజిత, అపర్ణ తదితరులతో పాటు గ్రామ పేద కూలీలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం**
**వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ**
**నిరుపేదలకు కాంగ్రెస్ అభయ హస్తం**
**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్**
**మొత్తం 11 వార్డులలో పెద్ద ఎత్తున ఇళ్ళ పంపిణీ**
**మరిన్ని వార్డులలో ఇళ్లకు త్వరలోనే పట్టాల పంపిణీ**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర):అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. మున్సిపాలిటీలోని 1, 3, 4, 8, 11, 19, 20, 21, 22, 26 వార్డుల్లో ఉన్న లబ్ధిదారులకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మంజూరైన ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు హాజరయ్యారు. అదేవిధంగా స్థానిక అధికార పార్టీ నాయకులు తదితర నాయకులు హాజరై వార్డులకు సంబంధించి లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల కోసమే ప్రభుత్వం ఈ ఇళ్లను మంజూరు చేసిందని, అర్హులైన వారికి మాత్రమే అందజేయడం జరిగిందని వెల్లడించారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కూడా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయకుండా అలసత్వం వహించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరిన్ని నిధులు కేటాయించి ఇళ్ళ మరమ్మతులు చేపట్టి ప్రస్తుతం పేద ప్రజలకు దశలవారీగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అందజేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పేదలకు సొంత ఇంటి కల నెరవేరిందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, తహసిల్దార్ నాగయ్య, కౌన్సిలర్లు మురళీమోహన్ (అప్పి), కొప్పునూరి ప్రవీణ్, అనిత, గౌస్ జానీ, గోపాల్, వసంత, ఎస్పీ శివ, దిలీప్ కుమార్, ముబారక్ అలీ ఖాన్, మాధవులు యాదవ్, బీరప్ప, ప్రదీప్ ముదిరాజ్, మనీష్, ఇసాక్, యాదగిరి యాదవ్, అర్జున్ లక్ష్మణ్, నీరటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి.మార్చి 9 : (విజన్ ఆంధ్ర)చందానగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఎస్ హెచ్ ఓ విజయ్ శంకర ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగినులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎస్ఐ సంధ్య గొట్టిపర్తి, మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి, నరసమ్మ, స్వప్న, నవనీత, పుష్పలీల, పెంటమ్మ, అరుణ, చైతన్య, జయమ్మ, తులసి, యాదమ్మ ఉన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఆంజనేయులు, ఖ్వాజా మొయినుద్దిన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థన స్థలంలో పరిశుభ్రంగా ఉంచండి మున్సిపల్ అధికారులను కోరిన ముస్లిం సోదరులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 9ఈద్-ఉల్-ఫితర్సందర్భంగా భారీ సంఖ్యలో జనం గుమిగూడే అవకాశం ఉన్నందున, ఆరాధకులకు సురక్షితమైన మరియు ఆహ్లాదకరమైనవాతావరణాన్ని నిర్ధారించడానికి ప్రాంగణం శుభ్రంగా, పరిశుభ్రంగా మరియు చక్కగా నిర్వహించడం చాలా అవసరం. అందువల్ల, రంజాన్ ఈద్‌కు ముందు ఈద్గా మైదాన్ శుభ్రపరచడం మరియు పరిశుభ్రత కోసం తక్షణ మరియు అవసరమైన చర్యలుతీసుకోవాలనిమేముమిమ్మల్నికోరుతున్నాము.చెత్త చెత్త మరియు అవాంఛిత వృక్షసంపదను తొలగించడంతో సహా మొత్తం ఈద్గా మైదాన్‌ను పూర్తిగా శుభ్రపరచడం. పరిశుభ్రతనుకాపాడుకోవడానికి మరియు ప్రజారోగ్య భద్రతను నిర్ధారించడానికి సరైన శానిటైజేషన్ మరియు క్రిమిసంహారక మందులను పిచికారీ చేయడం.భక్తుల కదలికను సులభతరం చేయడానికి మరియు సీటింగ్ ఏర్పాట్లు చేయడానికి నేలను చదును చేయడంప్రార్థన తర్వాత శుభ్రపరచడం కోసం పారిశుధ్య కార్మికులనునియమించడంఈద్గా మైదాన్‌లో ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలు చేయడానికి మాకు పెండల్ (టెంట్) మరియు మైక్ ఏర్పాట్లు అందించం పైన పేర్కొన్న చర్యలను వీలైనంత త్వరగా చేపట్టాలని సిద్దిపేట మున్సిపల్ కౌన్సిల్‌ను మేము సవినయంగా


# పారిశుధ్యపై అధికారుల అవగాహన



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 9 విజన్ ఆంధ్ర "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాలుగో రోజు కార్యక్రమాలను అధికారులు విభిన్న రీతుల్లో నిర్వహించారు. "పరిశుభ్ర పట్టణం ప్రగతికి బాట" అనే థీమ్ తో ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుండి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, అలాగే ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ-వేస్ట్ (జు-ఔషుర్వ) సేకరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించారు. ఇళ్ల నుండి, వ్యాపార సంస్థల నుండి పాడైపోయిన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.అలాగే బోయలకుంట పార్కులో కంపోస్ట్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. పార్కులో రాలిన ఆకు వ్యర్థాలను సేకరించి వాటిని ప్రకృతి సిద్ధమైన ఎరువుగా మార్చే ప్రక్రియను చేపట్టారు.అనంతరం వార్డు నంబర్24లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్లను పరిశుభ్రం చేయడం, చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టు కొమ్మలు

**బూత్ కమిటీల్లో, గ్రామ కమిటీలు, మండల అధ్యక్షులు క్రియాశీలకమైన బాధ్యత**
**గ్రామ అధ్యక్షులే గ్రామస్థాయిలో ప్రథములు**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : సంస్థాగత బలోపేతానికి, నాయకత్వ సామర్థ్యాల పెంపు, బూతు స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసి సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మండల అధ్యక్షుల ఎన్నికల ప్రక్రియ కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి శివసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ పటిష్టత కోసం ఐక్యతగా పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. గతంలో ఉన్న మండల కమిటీలకు , ప్రస్తుత నూతనంగా ఎన్నుకునే మండల కమిటీలకు వ్యత్యాసాలు చాలా ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వెళ్లాలని, సంస్థాగత , గ్రామ కమిటీలు, బూత్ కమిటీల్లో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. పార్టీకి నిబద్ధతగా పనిచేసే వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని, కొత్తగా ఎన్నుకొనున్న మండల అధ్యక్షులు కార్యవర్గానికి కీలకంగా బాధ్యతలు పనిచేయాల్సి ఉంటుందన్నారు. శ్రీరంగపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షు కార్యవర్గానికి పలువురులు దరఖాస్తు చేసుకోగా వారి దరఖాస్తులను జిల్లా అధ్యక్షులు పరిశీలించి , అధిష్టానం ఆదేశాల మేరకు నియామకం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రమోదిని రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు విజవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ లు, జిల్లా మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు రాములు యాదవ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, రాదీజ జనరల్ సెక్రెటరీ కోట్ల రవి, న్యాయవాది తిరుపతయ్య మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ, కదిరే రాములు,జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పాండు సాగర్,నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.